## 13 పంచాయతీలకు సొంత భవనాలు లేవ్

అద్దె ఇళ్లలో అరకొర వసతులు
మాడ్గుల మండలంలో పంచాయతీ పాలకులకు సవాళ్లు
4






రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## కొండెక్కుతున్న కోడిగుడ్డు

### హోల్‌సేల్ ధర 7.50 - బహిరంగ మార్కెట్లో రూ.8

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** ఒకసారి మటన్, మరోసారి చికెన్ ధరలు పెరుగుతుండగా ఈసారి కోడిగుడ్ల ధరలకూ రెక్కలొచ్చాయి. నాలుగైదు రోజులుగా మార్కెట్లో గుడ్ల ధర పెరగడంతో వినియోగదారులు అయోమయానికి గురవుతున్నారు. హోల్‌సేల్‌లో ఒక్కో గుడ్డు ధర రూ.7.30 పలుకగా బహిరంగ మార్కెట్లో 8 రూపాయలు నిర్ణయించారు. పౌల్ట్రీ చరిత్రలోనే ఇదే అత్యధిక ధరలుగా వ్యాపారులు పేర్కొంటున్నారు. అసలే శీతాకాలం గుడ్ల వినియోగం కూడా కాస్త ఎక్కువగానే ఉంటుంది. కొంతకాలంగా గుడ్ల ఉత్పత్తులు గణనీయంగా తగ్గాయని, దానివల్లనే ధరలు పెరిగాయని వ్యాపారులు అంటున్నారు. డిమాండ్‌కు సరిపడా గుడ్లు లేక అమాంతంగా ధరలు పెరిగాయి. ఇది వరకు గుడ్డు ధర రూ.5 నుంచి 6 రూపాయలు పలికింది. కేవలం నాలుగైదు రోజుల మిగతా 4లో



ముస్తాబు చేసిన తాండూరు మండలం అంతారం గ్రామ పంచాయతీ భవనం

## పాత భవనంలోనే హ్యాట్రిక్ సర్పంచ్

### మండలానికి రెండు గ్రామాలకు ఎమ్మెల్యేల హాజరు

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** గ్రామ పంచాయతీలకు కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లు సోమవారం బాధ్యతలు చేపట్టనున్నారు. ఇందుకోసం ఏర్పాట్లు చేసుకున్నారు. పలు పంచాయతీ భవనాలకు పేయింట్లు వేశారు. చాలాచోట్ల పాత భవనాలను శుభ్రపరిచి ఏర్పాట్లు చేశారు.

**పాత ఫర్నిచర్ మాకొద్దు**

పాత ఫర్నిచర్‌ను తొలగించాలని కొత్త సర్పంచ్‌లు కోరినా ఖజా నాలో డబ్బులు లేక కార్యదర్శులు మౌనంగా ఉండిపోయారు. బాధ్యతలు చేపట్టిన తర్వాత కొత్త ఫర్నిచర్ కొనుగోలు చేసే అవకాశాలు ఉన్నాయి. ఇది వరకు సర్పంచ్‌లు కూర్చున్న కుర్చీలను కాకుండా కొత్త వాటిలో తాము కూర్చుంటామని భీష్మించుకున్నట్లు తెలిసింది.

జిల్లాలో మొత్తం 594 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. 72 మంది సర్పం చ్‌లు ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం తెలిసిం దే. తాండూరు నియోజకవర్గంలో అత్యధికంగా 26 మంది, పరిగిలో 18 మంది, వికారాబాద్‌లో 16, కొడంగల్‌లో 12 మంది ఏకగ్రీవంగా సర్పంచ్‌లుగా ఎన్నికైనారు. మిగిలిన సర్పంచ్‌లు మూడు దశల్లో జరిగిన ఎన్నికల్లో విజయం సాధించారు. సర్పంచ్‌ల బాధ్యతల స్వీకరణ మహోత్సవానికి ఎమ్మెల్యేలు, ఇన్చార్జ్‌లు హాజరవుతున్నారు. ప్రతి మండలంలో రెండేసి పంచాయతీల్లో కార్య క్రమాలకు వారు హాజరవుతారని అధికారవర్గాల సమాచారం.

**ఇక్కడ గనులున్నా జనరల్ ఫండ్ తక్కువే**

తాండూరు మండలం మల్కాపూర్‌లో సరిగిరిపేట పండరి వరసగా హ్యాట్రిక్ విజయం సాధించారు. గడచిన రెండు పర్యాయాలు ఆయన సతీమణి సిరిగిరిపేట విజయలక్ష్మీ సర్పంచ్‌గా సమర్థవంతంగా పరిపాలించారు. మల్కాపూర్ గ్రామం చుట్టూ అపారంగా నాపరాతి గనులు విస్తరించి ఉన్నాయి. వాటితో పాటు రెండు భారీ సిమెంట్ కర్మాగారాలు ఉన్నాయి. కానీ జనరల్ ఫండ్ చాలా తక్కువగా సమ కూరుతోంది. గతంలో యేడాది 30 లక్షల రూపాయల వరకు సమకూరేది. ఇప్పుడు యేటా 10 లక్షల రూపాయల మాత్రమే జమ అవుతున్నాయి. గనుల్లో చాలా వరకు లీజులు లేకపోవడం, కొత్త లీజులు ఇవ్వనందున ఆదాయం సమకూరడం లేదు. పైగా డీఎంఎఫ్‌టీకే జమ కావడం వల్ల ఇక్కడి నిధులు ఇతర ప్రాంతాలకు ప్రభుత్వం మళ్లిస్తోంది.

## అను నేను.... అంతఃకరణశుద్ధిగా




### పంచాయతీల్లో నేటి నుంచి ప్రజాప్రతినిధుల రూలింగ్..

షాద్‌నగర్‌లో కొత్తవారే అత్యధికం - 153 మందిలో 70 మంది మహిళలే..
పోటీలో మెరిసిన యువశక్తి..స్వతంత్రులు అంతంత మాత్రమే..
కొన్నిచోట్ల మాత్రమే రెబల్స్ ప్రభావం..
ఆధిపత్యం చాటిన కాంగ్రెస్..గట్టి పోటీ ఇచ్చిన బిఆర్ఎస్
ప్రమాణ స్వీకారానికి సర్పంచులు సిద్ధం
ప్రజా క్షేమమే అంతిమ లక్ష్యంగా చేయాలంటున్న ఓటర్లు

**షాద్‌నగర్, డిసెంబరు 21, ప్రభాతవార్త :** గ్రామపంచాయతీలలో ఏడాది తర్వాత కొత్త సర్పంచ్ల పాలన మొదలు కాబోతోంది.. షాద్ నగర్ నియోజకవర్గంలో పంచాయతీలకు పాలన వ్యవస్థ రాబోతోంది.. ఈసారి అధిక శాతం కొత్త సర్పంచులే రాజ్యం ఏలేందుకు సిద్ధమవుతున్నారు.. దీనితో గ్రామీణ ప్రజలు అభివృద్ధిపై కోటి ఆశలు పెట్టుకున్నారు.. షాద్‌నగర్ నియోజకవర్గంలో అంతఃకరణశుద్ధితో పాలన చేసే సర్పంచ్‌లు ఎంతమందో చూడాలని స్థానికులు పేర్కొంటున్నారు. షాద్‌నగర్ నియోజకవర్గంలో మొత్తం 153 గ్రామపంచాయతీలకు తొలివిడత ఎన్నికలు జరిగాయి. ఫరూక్ నగర్ మండలంలో 47, కేశంపేట మండలంలో 29, కొందుర్గు మండలంలో 22, కొత్తూరు మండలంలో 12, నందిగామ మండలంలో 19, చౌదరిగుడా మండలంలో 24 కలిపి మొత్తం 153 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఆయా గ్రామ పంచాయతీలలో 37 స్థానాలు జనరల్, 31 స్థానాలు జనరల్ మహిళ, 16 స్థానాలు బిసి, 13 స్థానాలు బిసి మహిళ, 15 స్థానాలు ఎస్సి, 14 స్థానాలు ఎస్సీ మహిళ, 15 స్థానాలు ఎస్టి, 12 స్థానాలు ఎస్టీ మహిళలకు కేటాయించారు. మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు ఉండడంతో ఈ విడత 83 మంది పురుషులు అధికారంలో ఉండగా, 70 మంది మహిళలు కొత్త సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేయబోతున్నారు. గతంలో పాలించిన సర్పంచులు చాలా మంది రిజర్వేషన్ల కారణంగా పోటీకి దూరం కాక కేవలం ముగ్గురు మాత్రమే రెండవసారి సర్పంచులుగా అధికారంలో ఉన్నారు. మిగతా వారంతా కొత్త వారే కాగా వీరిలో 30 శాతం మంది యువకులు ఉన్నారు. ఇక పార్టీలపరంగా తీసుకుంటే కాంగ్రెస్ పార్టీ 24 స్థానాలలో విజయం సాధించి తన ఆధిపత్యాన్ని చాటింది. మరో వైపు నలుగురు రెబల్స్ కూడా గెలిచారు. ఇక బిఆర్ఎస్ 65 స్థానాలలో విజయం సాధించగా బిజెపి రెండు స్థానాలతో సరిపెట్టుకుంది. ఏడు స్థానాలలో స్వతంత్రులు విజయం సాధించారు. కేశంపేట మండల కేంద్రంలోని పెద్ద చోట స్వతంత్ర అభ్యర్థి విజయం సాధించడం గమనార్హం. ప్రస్తుతం మిగతా 4లో

## అవినీతికి దూరంగా ఉంటేనే.. మరో ఛాన్స్

### శంషాబాద్ జనం ఆకాంక్ష




ప్రమాణస్వీకారానికి ముస్తాబవుతున్న పంచాయతీ కార్యాలయం

**రంగారెడ్డి (శంషాబాద్), డిసెంబరు 21 (ప్రభాతవార్త) :** అంబరాన్ని అంటిన ఎన్నికల హడావుడి.. విజయోత్సవ సంబరాలు.. విహారయాత్రలు విందులు వినోదాలతో గ్రామాల లోని నాయకులు, సహచర బంధుగణం నిద్రలేని రాత్రులు గడుపుతూ ఓటర్లను ఆకర్షించడానికి విశ్వప్రయత్నాలు చేశారు. పల్లెపూరులో అభ్యర్థులు ఒకరిని మించి మరొకరు పోటీపడుతూ ప్రచార పర్వాన్నీ ముగించుకొని మూడు విడతలుగా ఎన్నికల్లో తమ అదృష్టాన్ని పరీక్షి ంచుకున్నారు. శంషాబాద్ మండలంలోని 21 గ్రామ పంచా యతీలకు ప్రథమ పౌరుడి నియామకాలు జరిగిపోయాయి. ఈ మేరకు ప్రభుత్వం ఆదేశాలతో నేడు అధికారికంగా ప్రమాణ స్వీకా రాలు చేసి గ్రామ పాలకులుగా కొలువు దీరనున్నారు. పోటీలో ఎంతమంది అభ్యర్థులున్నప్పటికీ చివరికి గెలుపొందేది మాత్రం ఒక్కరే. కొలువుతీరాక కక్షగట్టే ధోరణితో, స్వార్థపూరిత ఆలోచన లతో, ఖర్చుపెట్టిన డబ్బును ఎలా రాబట్టు కోవాలోనని, తమకు మద్దతివ్వని వారిపై ఏవిధంగా కక్షపూరిత చర్యలు చేపట్టాలనో గాకుండా ఆదర్శ మిగతా 4లో

## పల్లెల్లో పండుగ శోభ



ఉమ్మెంత్యాల పంచాయతీ భవనానికి రంగులు వేస్తున్న దృశ్యం

### బంధుమిత్రులకు ప్రత్యేక ఆహ్వానాలు

పంచాయతీ భవనాలకు విద్యుత్ కాంతులు
కొత్త సర్పంచ్‌లకు ఫ్లెక్సీలు, బ్యానర్లు కట్టిస్తున్న అభిమానులు

**కొందుర్గు, డిసెంబరు 21 ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచుల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి పంచాయతీ సిబ్బంది ఏర్పాట్లను పూర్తి చేశారు. మండల పరిధిలోని పలు గ్రామ పంచాయతీ భవనాలను రంగురంగులతో ముస్తాబు చేశారు. ఈనెల 22వ తేదీన కొత్త సర్పంచుల ప్రమాణ స్వీకారోత్సవానికి రాష్ట్ర ప్రభుత్వం ముహూర్తం ఖరా రు చేయడంతో అయా గ్రామ పంచాయతీల గ్రామ కార్యదర్శిలు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. గ్రామ పంచాయతీ భవనాల ముస్తాబుతోపాటు విద్యుత్ దీపాలు, పచ్చని తోరణాలను ఏర్పాటు చేశారు. అలాగే నూతన సర్పంచులు, వార్డు సభ్యులు ప్రమా ణస్వీకారానికి బంధుమిత్రులను మిగతా 4లో

## చట్టం తెలుసుకుంటేనే చక్కదిద్ద గలిగేది



- సర్పంచే గ్రామానికి ప్రథమ పౌరుడు
- ప్రజలకు శాపంగా మారుతున్న కొత్త ప్రజాప్రతినిధుల మిడిమిడి జ్ఞానం
- మరింత అవగాహన పెంచితేనే సమర్థవంతమైన పాలన

**(కొడంగల్, ప్రభాతవార్త)**
కొడంగల్ నియోజకవర్గంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు రసవత్తరంగా జరిగాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా గ్రామీణ యువతలో రాజకీయ చైతన్యం పెరుగడంతో ఈసారి నియోజకవర్గ వ్యాప్తంగా విద్యార్థికులు, యువతీయువకులు బరిలో నిలిచారు. స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు కూడా పోటీకి తలబడ్డారు. సర్పంచి గ్రామ ప్రజలకు ప్రతినిధి. గ్రామానికి ప్రథమ పౌరుడు. మంచి పాలన అందించి తరతరాలకు గుర్తుండిపోయే పాలకులు. అయితే వీరందరికీ పంచాయతీకి ఏటా ఎన్ని నిధులు వస్తాయి..? పల్లె ప్రగతి కోసం ఏం చేయాలి..? తదితర అంశాలలో చాలామందికి మిడిమిడి జ్ఞానం మాత్రమే ఉండటంతో ప్రజలకు శాపంగా మారుతోంది. ప్రజా ప్రతినిధుల అవగాహన రాహిత్యాన్ని ఆసరగా చేసుకుని కొంతమంది అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించిన దాఖలాలు గతంలో కనిపించాయి. కొత్తగా ఎన్నిక అయిన వారంతా పంచాయతీ చట్టంపై అవగాహన పెంచుకోవాల్సి న అవసరం ఉంది. పంచాయతీ ఆదాయ వనరులు ఇలా ఉంటాయని పంచాయతీరాజ్ చట్టం నిపుణులు చెబుతున్నారు.
పంచాయతీ తప్పనిసరిగా విధించేవి పన్నులే. ఇంటి పన్నులు, కాటా రుసుము, ప్రకటనలపై పన్ను, గ్రాంథాలయ పన్నులు

**రుసుముల రూపంలో :** లైసెన్స్ ఫీజులు, ప్రభుత్వ స్థలాల అక్రమణలు రుసుము, జప్తు ఫీజు, రహదారి ఫీజు, స్థిరాస్తి, వెంచర్ల రుసుములు, భవన నిర్మాణ అనుమతికి సంభందించిన రుసుము, కేబుల్ ప్రచారాలకు సంభందించిన రుసుము, బందెల దొడ్డి ఫీజు, ఇంటి కుళాయిల పన్నులు.

**ఆస్తుల మీద :** సంతల వేలం, సైకిల్ స్టాండ్, కబేళాల వేలం, ఎరువుల వేలం, చేపల చెరువుల వేలం, పండుగలు, ఉత్సవాల సందర్భంగా వేలం, ఇసుక సీనరేజీ

**రాష్ట్ర ప్రభుత్వం నుంచి :** వృత్తి పన్ను, లోకల్ సెస్, నీటి తీరువా, స్టాంప్ డ్యూటీపై సర్‌చార్జి ,వినోద పన్ను, సీనరేజీ రుసుము, మెజిస్ట్రేరియల్ రుసుము.
తలసరి గ్రాంట్, సిబ్బంది జీతాల నిధులు, మిగతా 4లో

## ప్రాణం మీదికి తెచ్చిన పరిశ్రమ..

ఊపిరితిత్తుల వ్యాధితో కార్మికుడికి అస్వస్థత
మొగిలిగిద్ద పరిశ్రమ వద్ద ఎలికట్ల గ్రామస్తుల ధర్నా
3

## కొత్త పాలకవర్గాలపై గంపెడాశలు

**కోట్‌పల్లి, డిసెంబరు, 21, ప్రభాతవార్త;** తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికల ఘట్టం పూర్తవడంతో నూతన సర్పంచులకు పదవీ బాధ్యతలు అప్పగించనున్నారు. ఈనెల 22న, గ్రామ పంచాయతీ పాలకవర్గాలు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. సుదీర్ఘ కాలం తరువాత కొత్తపాలక కొలువు తీరనున్నాయి. కేంద్రం నిధులకు ఢోకా లేకుండా ఉండటంతో పల్లెలు ప్రగతి బాట పట్టనున్నాయి. ఇప్పటి వరకు నెలకొన్న స్తబ్దత వీడనున్నది. మూడు విడుతల్లో గెలపొందిన సర్పంచులు అందరికి ఇప్పటికే ధృవీకరణ పత్రాలు అందజేశారు. నూతన సర్పంచులు, వార్డు సభ్యులు తొలిసారిగా ఈనెల 22న అధికారికంగా సమావేశం కానున్నారు.



గ్రామాల్లో కొత్త పాలకవర్గాల రాకతో సందడి నెలకొంది. ఏడాది కాలంగా స్పెషల్ ఆఫీసర్ల పాలన కొనసాగిన నేపథ్యంలో కొత్తపాలక మండళ్లపై ప్రజలు గంపెడాశలు పెట్టుకున్నారు. పల్లెలు కుడా అభివృద్ధి పథంలో పయనించే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు. ఇప్పటికే ఈ దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది.

### అత్యవసరాలివీ..

- సురక్షిత మంచినీరు
- డ్రైనేజీల నిర్వహణ
- పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన
- సమర్థవంతంగా ప్రాథమిక వైద్యం

గ్రామాలకు పెద్ద ఎత్తున్న నిధులు కేటాయిస్తుందని అధికార పార్టీ నేతలు ఆశాభావం వ్యక్తంచేస్తున్నారు.

**సర్పంచులకు ప్రధాన సవాళ్లు ..**

గ్రామంలో ప్రజలకు సురక్షిత మంచినీరు అందించడం పంచాయతీ ప్రధాన కర్తవ్యం. అనేక వ్యాధులకు కలుషిత నీరు ప్రధాన కారణంగా ఉంటుంది. ప్రతి గడపకు సురక్షితమైన మంచి నీరందించేలా కృషి చేయాలి. మిషన్ భగీరథ వాటర్ ట్యాంకుల శుభ్రం, పైపులైన్లు లీకేజీ వంటి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి. మిగతా 4లో

## అటు ఇటు అయినా పొరపాటు లేదోయ్

రసవత్తరంగా రావులపల్లి రాజకీయం
గెలిచిన సర్పంచ్...ఓడిన అభ్యర్థులకు విందు భోజనం
రెండు వర్గాలుగా విడిపోయి దావత్‌కు హాజరు
4

## పోరులోనే కాదు.. ప్రగతిలోనూ ముందుంటా

### పట్టణాలుకు తీసి పోని రీతిలో పల్లెలను తీర్చిదిద్దుతాం

సర్పంచులుగా గెలిచిన మహిళా మణుల మనోగతం
కొత్త సారథులకు స్వాగతం పలుకుతున్న సమస్యలు

**నందిగామ, డిసెంబరు 21, ప్రభాతవార్త:** నందిగామ మండలంలో 19 గ్రామ పంచాయతీలుండగా కన్హ శాంతివనం ఏకగ్రీవమైంది. ఇందులో నర్స ప్పగూడ, రంగాపూర్, మేకగూడ, మొదల్లాగూడ, శ్రీనివాసులగూడ, ఈదులపల్లీ, అంతిరెడ్డి గూడ, మొత్తులగూడ గ్రామాలలో మహిళలకు కేటాయించారు. అందివచ్చిన అవకాశం సద్వినియోగం చేసుకొని మగవారికి తీసిపోని రీతిలో ఎన్నికల పోరులో సత్తా చాటి సర్పంచులుగా గెలిచి మహారాణులైయ్యారు. వీరికి ఆయా గ్రామాలలో సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి.



**అంతిరెడ్డిగూడకు అన్నీ అగచాట్లే**

నందిగామ గ్రామ పంచాయతీ నుండి విడిపోయి కొత్తగా అవతరించిన అంతిరెడ్డిగూడ సర్పంచ్ మంజుల యాదగిరిలకు సరికొత్త సమస్య తలెత్తింది. అద్దె భవనంలో గ్రామ పంచాయతీ కొనసాగుతోంది. అంగన్వాడి భవనంలో పాఠశాల నిర్వహిస్తున్నారు. నందిగామ నుంచి నరసప్పగూడకు వచ్చే ఇరుకు రహదారి వాహనచోదకులను తీవ్రంగా ఇబ్బంది పెడుతోంది.

**అందరి సహకారం తీసుకుంటా**

అందరి సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా. మిగతా 4లో

## ప్రమాణ స్వీకారానికి ముందే ఇచ్చిన మాట నిలబెట్టుకుని..

### సొంత ఖర్చులతో నూతన బోర్

వార్డు సభ్యురాలు స్వప్న ఆదర్శం



మంచినీటి బోరును ప్రారంభిస్తున్న సర్పంచ్ స్వప్న

**కేశంపేట, డిసెంబరు 21 ప్రభాతవార్త :** ప్రతి చిన్న సమస్యకూ ప్రభుత్వంపై ఆధరపడకుండా స్వచ్ఛందంగా పరిష్కరించవచ్చని నిరూపించారు వార్డు సభ్యురాలుగా ఎన్నికైన స్వప్న. నిధులు మంజూరయ్యే వరకూ నిరీక్షిస్తే ప్రజల ఇబ్బందులు ఎప్పటికి తీరుతాయనుకున్నారు. ఎవరికి వారు తమ శక్తి మేరకు గ్రామాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిస్తూ ముందుగా తాను ఆచరించి చూపించి పలువురు ప్రజాప్రతినిధులకు ఆదర్శంగా నిలిచారు. పనులు చేయాలంటే పెద్ద పెద్ద పదవులు ఉండాల్సిన అవసరం లేదని నిరూపించారు. ప్రమాణస్వీకారం కూడా కాకుండానే తన తొలి అడుగు వేసి శభాష్ అనిపించుకున్నారు.

వివరాల్లోకి వెళితే కేశంపేట మండలం కొత్తపేట గ్రామంలోని 4వ వార్డులో గత కొంత కాలంగా ప్రజలు తీవ్ర నీటి ఏద్దటితో ఇబ్బంది పడుతున్నారు. ఎన్నికల ముందు ప్రచారంలో భాగంగా ఈ సమస్యపై వార్డ్ సభ్యులకు హామీ ఇచ్చారు. తనను గెలిపిస్తే ప్రప్రథమంగా ఈ సమస్యమీదే దృష్టి పెడతానని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఆదివారం వార్డులో నూతన బోర్ వేయించటంతో కాలనీ వాసులు ఆమెకు అభినందిచారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు నవీన్ కుమార్, మల్లేష్ యాదవ్, జమాల్ ఖాన్, నరేష్ యాదవ్, ఉపసర్పంచ్ కర్నాటి దర్శన్, సీనియర్ నాయకులు కుంటి లక్ష్మయ్య, జగన్ రెడ్డి, మహేందర్ రెడ్డి, బండారి దశరథ, గొడుగు కృష్ణయ్య, భారాస గ్రామ కమిటీ అధ్యక్షులు గణేష్ గౌడ్, వార్డు సభ్యులు అల్లే ప్రవళిక సంతోష్, చుక్క శ్రీను, కాకునూర్ కృష్ణ, నాయకులు పెరుమాళ్ల సతీష్, విజయ్, ఆంజనేయులు, సురేష్ గౌడ్, మండలి యాదగిరి, రమేష్, పర్వేజ్, పులి బిక్షపతి, పసుల బాలరాజ్, కుమ్మరి పర్శరాములు, బాలయ్య గౌడ్, అశ్రర్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం నిర్వీర్యానికి కుట్ర

### గాంధీ పేరు తొలగించటం గ్రామీణ భారతానికి అవమానం

డిసిసి చీఫ్ వజ్రేష్ యాదవ్



మేడ్చల్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**మేడ్చల్, డిసెంబరు 21. ప్రభాతవార్త :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరును మార్చాలన్న కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ డిసిసి చీఫ్ వజ్రెష్ యాదవ్ ఆధ్వర్యంలో మేడ్చల్ పట్టణంలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిగతా 4లో



## నూతన సర్పంచులకు సన్మానం..

**కేశంపేట, డిసెంబరు 21, ప్రభాతవార్త :** కేశంపేట మండల పరిధిలోని తొమ్మిది రేకుల, నిర్దవెల్లి గ్రామాల నుండి సర్పంచులుగా ఎన్నికైన బీ కవితా కరుణాకర్ రెడ్డి, చేదురువల్లి భాస్కర్ గౌడ్‌లను తొమ్మిది రేకుల గ్రామ రెడ్డి యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కరుణాకర్ రెడ్డి స్వగృహంలో శాలువా, పూల బొకేతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం సోదరులు బీసరత్నాకర్ రెడ్డి, ఎనుముల భూపాల్ రెడ్డి, నరేష్ రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, సుజీవరెడ్డి, సంజీవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



సామూహిక హనుమాన్ చాలీసా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

## ఆకట్టుకున్న సామూహిక చాలీసా పఠనం

**షాద్‌నగర్, డిసెంబరు 21, ప్రభాతవార్త :** మొగిలిగిద్ద గ్రామంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో మూడవ వరం దేవాలయంలో సామూహిక హనుమాన్ చాలీసా పఠనం జరిగింది. ప్రజలలో భక్తి తరంగాలు ఉప్పొంగిపోయాయి. గ్రామానికి చెందిన చిన్నారులు సమూహికంగా హనుమాన్ చాలీసా పఠనం చేసి దేవాలయంలో ఆధ్యాత్మికత వాతావరణాన్ని నింపారు. చిన్నారులు పవిత్రంగా శ్రీ గణపతి స్తోత్రం, నవగ్రహ స్తోత్రాలు ఏకకంఠంగా పారాయణం చేసి ఆకట్టుకున్నారు. నూతన సర్పంచిగా ఎన్నికైన బుగ్గ కృష్ణ చాలీసా పఠన బృందాన్ని సన్మానించారు. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, భక్తులు, తల్లిదండ్రులు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. చిన్నారుల్లో భక్తి భావన పెంపొందించడం, సంస్కృతి – సంప్రదాయాలను పరిచయం చేయడం లక్ష్యంగా దేవాలయ నిర్వాహకులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించటం అభిందనీయమన్నారు.



సిసి రోడ్డు పనులు పరిశీలిస్తున్న నాయకులు

## క్రిస్టియన్ కాలనీ అభివృద్ధికి చర్యలు

**షాద్‌నగర్, డిసెంబరు 21, ప్రభాతవార్త :** షాద్‌నగర్ పట్టణంలో అత్యంత కీలక కాలనీ క్రిస్టియన్ కాలనీ అని ప్రభుత్వ కార్యాలయాలకు ఈ కాలనీ ద్వారా అనుసంధానమయ్యే రోడ్లతో పాటు ముఖ్య వీధుల్లో సిసి రోడ్ల నిర్మాణం పనులు పూర్తిస్థాయిలో చేపట్టబోతున్నట్లు పట్టణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెంది తిరుపతిరెడ్డి స్పష్టం చేశారు. కాలనీలో సిసి రోడ్డు నిర్మాణాన్ని బస్తీ వాసులతో కలిసి ఆయన ప్రత్యేకంగా పరిశీలించారు. సిసి రోడ్డు నిర్మాణంలో భాగంగా నాణ్యత తదితర అంశాలను ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో క్రిస్టియన్ కాలనీలో దాదాపు ఒక కోటి రూపాయలు నిధులతో సిసి రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఇదివరకే ఒక రోడ్డు పూర్తి అయిందని మరికొన్ని రోడ్డు పనులు చేపట్టబోతున్నట్లు తెలిపారు. కాలనిలో ఇంకా శ్మశానవాటికకు వెళ్లే వైపు ఉన్న రోడ్డు అదేవిధంగా ఎమ్మార్వో ప్రభుత్వ కార్యాలయ రోడ్డు ఇంకా ఇతర ముఖ్యమైన రోడ్లను నిర్మించేందుకు పూర్తిస్థాయిలో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తిరుపతిరెడ్డి తెలిపారు. క్రిస్టియన్ కాలనీ అన్ని కాలనీల కన్నా ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు తనవంతు కృషి చేస్తానని తిరుపతిరెడ్డి తెలిపారు. సిసి రోడ్డును పరిశీలించిన వారిలో బస్తీ వాసులు అలెగ్జాండర్ సజ్జత్ అన్వర్ భాయ్ గిరి వజ్ర లింగం తదితరులు ఉన్నారు.

## 295 క్రిమినల్ కేసులు పరిష్కారం



లోక్ అదాలత్‌లో పాల్గొన్న న్యాయమూర్తి

**షాద్‌నగర్, డిసెంబరు 21, ప్రభాతవార్త :** సివిల్, క్రిమినల్, బ్యాంకు, డ్రంక్ అండ్ డ్రైవ్, టెలిఫోన్ డిపార్ట్మెంట్, మరియు పిట్టి కేసుల పరిష్కారం దిశగా సాగిన లోక్ అదాలత్ కార్యక్రమం అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి మరియు మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ స్వాతి రెడ్డి ఆదేశాలతో ప్రారంభమై ఆదివారం సాయంత్రం ముగిసింది. లోక్ అదాలత్ కార్యక్రమంలో మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎస్ స్వాతి రెడ్డి తో పాటు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కొత్త రవి, జూనియర్ సివిల్ జడ్జి మల్యాల సాహితి, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, పట్టణ న్యాయవాదులు, పోలీసు సిబ్బంది, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. రాజీమార్గమే రాజమార్గంగా సాగిన లోక్ అదాలత్ కార్యక్రమంలో కక్షి దారులు పాల్గొని వివిధ క్రిమినల్ కేసులలో రాజీ కుదుర్చుకున్నారు. లోక్ అదాలత్ కార్యక్రమంలో నేరం ఒప్పుకున్న కేసులకు గాను క్రిమినల్ కేసులు 295 పరిష్కారం కాగా, డ్రంక్ అం డ్ డ్రైవ్ కేసులు 557, సివిల్ కేసులు 01, టెలిఫోన్ కేసులు 29 మొత్తం 882, క్రిమినల్ కేసులలో కక్షి దారులు రాజీ కుదుర్చుకుని కేసుల ను పరిష్కరించుకోగా మొత్తం క్రిమినల్ కేసులు పరిష్కరించబడ్డాయి. లోక్ అదాలత్ కార్యక్రమం సందర్భంగా కేసుల పరిష్కారానికి చొరవ చూపిన న్యాయవాదులను మరియు పోలీసులను, కోర్టు సిబ్బందిని అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎస్ స్వాతి రెడ్డి అభినందించారు.

## శంషాబాద్ ప్రత్యేక జోన్ కోసం రేపు బంద్

**రంగారెడ్డి, (శంషాబాద్) , డిసెంబరు 21 (ప్రభాత వార్త):** శంషాబాద్‌ను ప్రత్యేక జోన్ ప్రకటించే వరకు ఉద్యమం ఆగదు.. సమిష్టిగా సమైక్యత చాటేలా ఈ నెల 23న తలపెట్టిన బంధం విజయవంతం చేయడం కోసం ప్రతి ఒక్కరు నడుం బిగించాలని శంషాబాద్ జేఏసీ పిలుపునిచ్చింది. ఆదివారం శంషాబాద్ మున్సిపల్ పరిధిలో శంషాబాద్ జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... శంషాబాద్ మున్సిపల్ పట్టణమును చార్మినార్ జోన్ లో వెళ్ళినం చేస్తే ఎంతటి ఉద్యమం అయిన చేస్తామని తెలిపారు. ఈనెల 23వ తేదీన శంషాబాద్ బందును స్వచ్ఛందంగా పాల్గొని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని కోరారు. శంషాబాద్ ప్రాంతాన్ని చార్మినార్ జోన్ లో విలీనం చేయడం వల్ల పట్టణ ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని వారు తెలిపారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రజలకు నష్టం కలిగిస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోణమొల్ల శ్రీనివాస్ ,దేవరపల్లి బుచ్చిరెడ్డి,దీప మల్లేష్ సీపీఐ పార్టీ నర్రా గిరి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మంచర్ల మోహనరావు, రజక సంఘం మెట్టు అశోక్, ముదిరాజ్ సంఘం పాముల సురేస్ ముదిరాజు, ఎమ్మార్పీఎస్ చిన్నగండు భాస్కర్,ఎన్ ఎస్ యు ఐ జిల్లా ఆనంద్, రాచమల్ల వర్ధన్, ఎస్ ఎఫ్ ఐ ప్రణయ్, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి చట్టం ఉసురు తీయొద్దు

**ఏఐసిసి కార్యదర్శి చల్లా వంశీచంద్‌రెడ్డి**

**రంగారెడ్డి అర్బన్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** మహ్మాత గాంధీ పేరును తొలగించి చట్టానికి తుట్లు పొడువద్దు అన్ని ఏఐసిసి కార్యదర్శి, సిడబ్ల్యుసి ప్రత్యేక అతిథులు చల్లా వంశీచంద్ రెడ్డి అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పేరును మార్చాలన్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో చేవెళ్ల నియోజకవర్గ పరిధిలోని అజీజ్ నగర్ ఉన్న మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐసిసికార్యదర్శి, సిడబ్ల్యూసి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డి, పిసిసి అద్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, కాంటెస్టెడ్ ఎమ్మెల్యేలు భీమ్ భరత్, జగదీశ్వర్ గౌడ్, కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, ముద్దగొని రామ్మోహన్ గౌడ్, కార్పొరేషన్ చైర్మన్లు జ్ఞానేశ్వర్ ముదిరాజ్, జైపాల్, చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జ్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, టిపిసిసి ఉపాధ్యక్షులు వేణు గౌడ్, రాష్ట్ర స్పోక్స్ పర్సన్ గౌరీ సతీష్ కుమార్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జెక్కిడి శివ చరణ్ రెడ్డిముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ



సందర్భంగా చల్లా మాట్లాడుతూ గ్రామీణ పేదల చెమటతో నడిచే చారిత్రాత్మక ఉపాధి పథకం నుంచి మహాత్మా గాంధీ పేరు తొలగించడం గాంధీజీకి మాత్రమే కాదని దేశంలోని కోట్లాది గ్రామీణ పేదలకు చేసిన ఘోర అవమానమని మండిపడ్డారు. ఇప్పటికే ఈ పథకానికి నిధులు తగ్గించడం, బకాయిలు పెంచడం, పనిదినాల్లో కోతలు విధించడం ద్వారా గ్రామీణ ఉపాధి హక్కును కేంద్రం బలహీనపరుస్తోందని మండిపడ్డారు. ఇప్పుడు రాజకీయ ద్వేషంతో మహాత్మా గాంధీ పేరు కూడా తొలగించాలనుకోవడం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. యూపీఏ ప్రభుత్వం హయాంలో అప్పటి ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్, యూపీఏ చైర్‌పర్సన్ సోనియా గాంధీ సంకల్పంతో గ్రామీణ పేదలకు గౌరవప్రదమైన ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. ఈ పథకం ద్వారా గ్రామాల నుంచి పట్టణాలకు వలసలు గణనీయంగా తగ్గాయని, నిరుపేద కుటుంబాలకు జీవనాధారం కలిగిందని పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వం మహాత్మా గాంధీ పేరును తొలగించడం అంటే గ్రామీణ భారతానికే అవమానమన్నారు. ఇది గ్రామీణ ఉపాధి హక్కును నిర్వీర్యం చేసే కుట్రగా కాంగ్రెస్ పార్టీ భావిస్తోందని స్పష్టం చేశారు. మహాత్మా గాంధీ పేరును తొలగించే ప్రయత్నాలను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి జనరల్ సెక్రటరీ సానం శ్రీనివాస్, సదా లక్ష్మీ, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి, టిపిసిసి సెక్రెటరీ శివకుమార్, టీపీసీసీ ప్రచార కమిటీ మెంబర్ వసీర్ ప్రకాష్ గౌడ్, బడంగ్పేట్ మాజీ మేయర్ పారిజాత, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నాగేందర్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రోహిత్ రెడ్డి, సేవాదళ్ అధ్యక్షులు రమాకాంత్, అన్ని నియోజకవర్గాల ఏబి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ అధ్యక్షులు, కార్పొరేషన్, డివిజన్ అధ్యక్షులు, మాజీ చైర్మన్లు, మాజీ కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, ఎస్సీ, బీసీ, మైనారిటీ, ఎస్టీ, సేవాదళ్ విభాగాల నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొని నిరసనకు మద్దతు తెలిపారు.

# గెలిచిన సర్పంచులు ప్రజల మన్ననలు పొందాలి

..ప్రజావసరాలను గుర్తించి బాధ్యతతో మెలగండి

..సర్పంచ్‌ల విజయోత్సవంలో బిజెపి రాష్ట్ర నేత ఆచారి

**తలకొండపల్లి, డిసెంబరు 21, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన సర్పంచ్ ఎన్నికల్లో గెలుపొందిన వారు ప్రజల అవసరాలను గుర్తించి గ్రామ ప్రజల మన్ననలు పొందే విధంగా బాధ్యతతో పని చేయాలని బిజెపి రాష్ట్ర నాయకులు, మాజీ జాతీయ బిసి కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి అన్నారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని వెంకట్రావుపేట్ సర్పంచిగా ఇమ్మడి మహేష్, గట్టు ఇప్పలపల్లి సర్పంచ్‌గా జీనుకుంట్ల చంద్రశేఖర్ గెలుపొందడంతో వారు నిర్వహించిన విజయోత్సవ ర్యాలీకి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా జరిగిన ఈ



వెంకట్రావుపేట విజయోత్సవ సభలో మాట్లాడుతున్న బిజెపి నేత ఆచారి

సందర్భంగా జరిగిన విజయోత్సవ సమావేశంలో ఆచారి మాట్లాడుతూ వెంకట్రావుపేట, గట్టు ఇప్పల పల్లి గ్రామాల సర్పంచులుగా బిజెపి అభ్యర్థులు గెలుపొందడం శుభపరిణామని, వారి గెలుపుకు కృషి చేసిన గ్రామ ప్రజలందరికీ ప్రత్యేక అభినందనలు తెలిపారు. గెలిచిన అభ్యర్థులు ప్రజలకు మేలు చేకూర్చే విధంగా వారికి ఎలాంటి సమస్యలు రాకుండా నిరంతరం తమ బాధ్యతలు గుర్తెరిగి పని చేయాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ వారు ఈ రెండు సంవత్సరాల కాలంలో ప్రజలకు ఎలాంటి మేలు చేయక పోవడంతో వారిపై ప్రజలకు విరక్తి కలిగిందని ఆయన విమర్శించారు. సర్పంచ్ ఎన్నికల్లో అధికార పార్టీకి ప్రజలు గట్టి గుణపాఠం చెప్పారని, రాబోయే ఎన్నికల నాటికి అధికార పార్టీ తుడుచుక పోవడం ఖాయమని ఈ సందర్భంగా నమ్మబలికారు. అనంతరం సర్పంచ్ గా గెల్పొందిన ఇమ్మడి మహేష్ చంద్రశేఖరులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు దశరథ్ నాయక్, ఈశ్వర్ నాయక్ ,రమేష్, బిజెపి నాయకులు పాండు ప్రసాద్ కుమార్ నీలకంఠం బిజెపి నాయకులు పాండు ప్రసాద్ కుమార్ నీలకంఠం పాండు, శీను, గొరిగ వెంకటయ్య, లక్ష్మణ్ జి, జంగయ్య గౌడ్ ,మహేష్, తో పాటు ఆయా గ్రామాల బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# లోక్‌ఆదాలత్‌లో 1,019 కేసులు రాజీ

**24.57 లక్షల జరిమానా**

**చేవెళ్ల, డిసెంబరు 21, ప్రభాతవార్త :** లోక్ అదాలత్‌లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అదనపు జిల్లా న్యాయమూర్తి బ్రుంగి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఆదివారం చేవెళ్ల కోర్టు ప్రాంగణంలో లోక్ అదాలత్‌ను నిర్వహించారు. లోక్ అదాలత్‌లో 1019 కేసులను పరిష్కరించి, 24 లక్షల 57 వేయిల 200 వందల రూపాయల జరిమానా విధించారు. ఈ సందర్భంగా అదనపు జిల్లా న్యాయమూర్తి బ్రుంగి శ్రీనివాస్ మాట్లాడుతూ లోక్ అదాలత్ ద్వారా తక్కువ ఖర్చుతో పాటు సమయం కూడ ఆదా అవుతుందన్నారు. సాధ్యనమైనంత వరకు ప్రజలు కేసులను రాజీ కుదిర్చుకుంటే ఎంతో మెలు జరుగుతుందన్నారు. చిన్ని చిన్న తగాదాలతో కోర్టుల చుట్టు తిరుగుతూ సమయం వృథా చేసుకోకుండా రాజీ మార్గంతో నడుచుకోవాలన్నారు. రాజీ చేసుకునే అవకాశం గల వివిద రకాల కేసులు క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన కేసులు, వైవాహిక జీవితం కుటుంబ సమస్యలకు సంబందించిన కేసులు, డ్రంకన్ డ్రైవ్, మోటారు వాహన చట్టం ఉల్లంఘన, చెక్ బౌన్స్ కేసులు, బ్యాంకు రికవరి కేసులు, విద్యుత్ చౌర్యం తదితర కేసులను లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవాలన్నారు. చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని వృదా చేసుకోవద్దని, రాజీ అంటే విజయం వైపు అడుగులు వేసే నిజమైన మార్గమన్నారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు త్వరగా న్యాయం అందితుందన్నారు. ప్రజలకు త్వరగా న్యాయం అందించడమే తమ న్యాయశాఖ లక్ష్యమన్నారు.



చేవెళ్ల కోర్టు ప్రాంగణలో లోక్ అదాలత్‌ను నిర్వహిస్తున్న న్యాయమూర్తులు శ్రీనివాస్, థశరథ రామయ్య, విజయ్‌కుమార్

ఈ కార్యక్రమంలో చేవెళ్ల సీనియర్ సివిల్ జడ్జీ కాట్రగడ్డ థశరథ రామయ్య, చేవెళ్ల జూనియర్ సివిల్ జడ్జి ఉపాద్యాయ విజయ్‌కుమార్, జెసీజె జెఎఫ్‌సీఎంలు రిటైర్డ్ న్యాయమూర్తి సాంబశివ, బార్ అసోసియోషన్ అద్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి మహేష్‌గౌడ్, ప్రభుత్వ అభియోక్త గీతా వణజాక్షీ, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ కుమార్, గ్రేడ్–11 ఏపిపి అలేపా రాణి, ప్రధాన ఎపీపీ నూతన్తో, కోర్టు సూపరిండెంట్ క్రిష్ణావేణి కోర్టు సిబ్బంది, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో రాజన్న పాలన రావాలి

**షాద్‌నగర్, డిసెంబరు 21, ప్రభాతవార్త :** వైసిపి అధినేత, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని షాద్‌నగర్ పట్టణంలో పార్టీ నేతలు, కార్యకర్తలు ఘనంగా వేడుకలు నిర్వహించారు. వైసీపీ జిల్లా నాయకుడు నేత శీలం శ్రీను ఆధ్వర్యంలో పట్టణంలోని ఆయన కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా శీలం శ్రీను మాట్లాడుతూ.. వైఎస్ రాజశేఖర రెడ్డి తనయుడిగా రాజకీయాల్లో అడుగుపెట్టిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, తనకంటూ ప్రత్యేకమైన రాజకీయ గుర్తింపును సంపాదించుకున్నారని అన్నారు. కాంగ్రెస్ అధిష్టానాన్ని ధిక్కరించి, అనేక అవమానాలు, అడ్డంకులను ఎదుర్కొంటూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని స్థాపించారని గుర్తు చేశారు. ప్రజల మధ్యకు నేరుగా వెళ్లి, పాదయాత్రల ద్వారా ప్రజా సమస్యలను తెలుసుకుని, ప్రజల నమ్మకాన్ని సంపాదించుకున్న నాయకుడు జగన్ అని పేర్కొన్నారు. ఎన్నో సంవత్సరాల పాటు నిరంతర పోరాటం చేసి, పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారని తెలిపారు. పేదల పక్షపాతిగా నిలిచి, సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగించిన నాయకుడు జగన్ మోహన్ రెడ్డి అని ప్రశంసించారు.



కేక్ కట్ చేస్తున్న వైసిపి నాయకులు

నవరత్నాల వంటి సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబానికి మేలు చేకూర్చారని చెప్పారు. తన తండ్రి వైఎస్ రాజశేఖర రెడ్డి ప్రజల హృదయాల్లో సంపాదించుకున్న స్థానాన్ని, అదే విధంగా జగన్ మోహన్ రెడ్డి కూడా కొనసాగిస్తున్నారని అన్నారు. తెలంగాణ లో రాజన్న పాలన రావాలని ఆకాంక్షి ంచారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని జగన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు . భవిష్యత్తులో కూడా జగన్ మోహన్ రెడ్డి ప్రజా సేవలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధి రోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పత్తి సంతు, నరసింహ, ఎలికట్ట బిక్షపతి, రాంరెడ్డి, కుంటోల్ల నరేష్, శివ, చెన్నయ్య, నరహరి యాదవ్, వెంకట్, శ్రీను, ప్రవీణ్,మహేష్, జగన్, రమణ రెడ్డి, మాజీ ఎంపిటిసి మంగంటి హనుమంత్ రావు , గణేష్,పాల్గొన్నారు.



ఖానాపూర్ సర్పంచ్ సిందూర వెంకటేష్‌ను సన్మానిస్తున్న చేవెళ్ల మాజీ ఎంపిపి మల్గారి విజయభాస్కర్‌రెడ్డి

## సర్పంచ్ బాధ్యతగా ఉంటేనే ప్రజలకు న్యాయం

**చేవెళ్ల, డిసెంబరు 21, ప్రభాతవార్త :** నూతనంగా ఎన్నికైన సర్పంచులు బాధ్యతతో పనిచేయాలని చేవెళ్ల మాజీ ఎంపిపి మల్గారి విజయభాస్కర్‌రెడ్డి సూచించారు. ఆదివారం చేవెళ్ల మండలం కేంద్రంలో నూతనంగా ఎంపికైన ఖానాపూర్ సర్పంచ్ సిందూర వెంకటేష్‌ను పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చేవెళ్ల మాజీ ఎంపిపి మల్గారి విజయభాస్కర్‌రెడ్డి గ్రామాభివృద్ధికి సర్పంచుల పాత్రనే కీలకమన్నారు. గ్రామంలో ప్రథమ పౌరుడు సక్రమంగా ఉంటేనే గ్రామంలోని సమస్యలు పరిష్కరం మౌతాయన్నారు. గ్రామాల అభివృద్ధికి సర్పంచులు పాటుపడాలన్నారు. సర్పంచులు స్వలాభం కోసం కాకుండా గ్రామ సంక్షేమం కోసం పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుల నత్తి క్రిష్ణారెడ్డి, సుదర్శన్, జైపాల్‌రెడ్డి, తొండుపల్లి రఘు, కొత్తకాపు ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయం ముట్టడికి నేటి నుండి పాదయాత్ర

**ఆమనగల్లు, డిసెంబరు 21, ప్రభాతవార్త :** న్యాయవాదుల హక్కుల పరిరక్షణ, న్యాయమైన డిమాండ్ల సాధన కొరకై ఈనెల 24న చేపట్టనున్న న్యాయవాదుల సచివాలయ ముట్టడి విజయవంతం చేయాలని ఆమనగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు అండేకర్ యాదిలాల్ కోరారు. ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టేందుకు ఆమనగల్లు నుండి సోమవారం పాదయాత్ర ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. న్యాయవాదుల ప్రధానమైన డిమాండ్లు రక్షణ చట్టం అమలు, 41 ఏ పీఆర్ పీసీ చట్టం సవరించాలని, ఆరోగ్య భీమా పెంపు, జూనియర్ న్యాయవాదులకు నెలకు ..10,000 స్టైఫండ్ ఇవ్వాలని తదితర డిమాండ్లతో ఈనెల 24 న సచివాలయం ముట్టడి ఉంటుందని ఆయన గుర్తు చేశారు.



మాట్లాడుతున్న అండేకర్ యాదిలాల్

అందులో భాగంగా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్లు ప్రాథమిక కోర్టు ఆవరణ నుండి పాదయాత్రతో రాజధానికి బయలుదేరుతున్నట్లు ఆయన వివరించారు. పాదయాత్రలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న న్యాయవాదులు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.



## చంద్రధన అభివృద్ధికి ప్రత్యేక నిధులు

**ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హామీ**

**తలకొండపల్లి, డిసెంబరు 21, ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని చంద్రధన గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా గ్రామానికి చెందిన వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసి విజయం సాధించిన కొత్త మహేష్, కిట్టు, శివకల, అయ్యన్న, భారతమ్మ, సత్తయ్యలతో పాటు గ్రామ కాంగ్రెస్ గ్రామ నాయకులు ఆదివారం హైదరాబాదులోని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు. గెలుపొందిన వార్డు సభ్యులను శాలువాలతో సన్మానించి అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో కీలక పాత్ర వహించాలని, చంద్రధన అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఏ.రాజేందర్ రెడ్డి. బి. శంకర్ రెడ్డి. సంతోష్. చిత్తరంజన్. రవీందర్ రెడ్డి. సిమ్మారెడ్డి.వెంకట్ రెడ్డి విష్ణు.రామకృష్ణ అజయ్.మాజీ ఎంపీటీసీ సభ్యులు రాములు. సుభాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## గెలిచిన సర్పంచ్‌ను సన్మానించిన జైపాల్ యాదవ్

**తలకొండపల్లి, డిసెంబరు 21, ప్రభాతవార్త:** తలకొండపల్లి మండల పరిధిలోని వెంకటాపూర్ సర్పంచ్‌గా గెలుపొందిన పుష్పమ్మ అంజిరెడ్డిని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఆదివారం ఘనంగా సన్మానించారు. ఆదివారం గెలుపొందిన వార్డు సభ్యులు సర్పంచ్‌తో కలిసి వెంకటాపూర్ గ్రామస్తులు హైదరాబాదులోని జైపాల్ యాదవ్ స్వగృహంలో కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనతో ప్రజలు విసిగిపోయారని, రాబోయే ఎన్నికల్లోని స్థానాల్లో టిఆర్ఎస్ గెలుపొందడం ఖాయమని ఆయన అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ తుంగలో తొక్కిందని, దాంతో ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీపై తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని, అందుకే స్థానిక సర్పంచ్ ఎన్నికలో బిఆర్ఎస్ పార్టీ అధిక స్థానాలు కైవసం చేసుకుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎంపీటీసీ ఆంజనేయులు గౌడ్ నాయకుడు లక్ష్మీనారాయణ వెంకట యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



గెలుపొందిన సర్పంచిని సన్మానిస్తున్న జైపాల్ యాదవ్

## సుంకిరెడ్డి సేవలు అభినందనీయం

**-సూదిని మనోహర్ రెడ్డి**

**మాడ్గుల, డిసెంబరు21, ప్రభాతవార్త:-** నిరుపేదలకు ఉచితంగా కంటి వైద్య సేవలు అందించడం అభినందనీయమని, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి చేస్తున్న సేవా కార్యక్రమాలు సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని అభ్యుదయ భారత్ ఫౌండేషన్ వైస్ చైర్మన్ సూదిని మనోహర్ రెడ్డిఅన్నారు. ఆదివారం మాడ్గుల మండల కేంద్రంలో ప్రత్యేక కంటి కంటి వైద్య శిబిరం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుంకిరెడ్డి ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు ఖరీదైన వైద్యానికి దూరంగా ఉన్నవారికి ఎంతో ఉపయోగపడుతుందని, కంటి పరీక్షలతో పాటు, కంటి శుక్లాల ఆపరేషన్లు ఉచితంగా చేయనున్నారని, అలాగే అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలు కూడా అందజేస్తున్నారని, సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఇప్పటికే వెల్దండ, ఆమనగల్, కల్వకుర్తి మండలాలలో విజయవంతంగా ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి ఎంతోమంది నిరుపేదలకు విజయవంతంగా కంటి చూపును అందించారని, మాడ్గుల మండలంలో నాల్గవ క్యాంప్ ను ఏర్పాటు చేయడం సంతోషకరమని, ప్రముఖ వైద్య నిపుణులు శంకర నేత్రాలయ చెన్నై వారిని మన ప్రాంతానికి తీసుకొచ్చి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయిస్తున్న సుంకిరెడ్డి ప్రత్యేక అభినందించారు. ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సుంకిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ మొదటి రోజు శిబిరాన్ని దాదాపు 300 మందికి పైగా సందర్శించగా, 200 మంది వరకు విజయవంతగా కంటి పరీక్షలు నిర్వహించామని చెప్పారు. పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చి కంటి పరీక్షలు చేయించుకుంటున్నారని, నిరుపేదలు, వృద్ధులు, మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాడ్గుల గ్రామ నూతన సర్పంచ్ ముధేంటి రజిత దేవయ్య గౌడ్, మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్య గౌడ్, ఐక్యత ఫౌండేషన్ మండల ఇంచార్జ్ జైపాల్ రెడ్డి, నాగిళ్ళ శివ, ఎరుకలి శివ తదితరులు పాల్గొన్నారు.



కంటి వైద్య చికిత్సలో పాల్గొన్న సూదిని మనోహర్ రెడ్డి



వీరమణి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందిస్తున్న ఫౌండేషన్ ప్రతినిధులు

## నిరుపేదకు అమ్మానాన్న ఫౌండేషన్ చేయూత

**కొడంగల్, డిసెంబరు 21, ప్రభాతవార్త :** ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబానికి అమ్మానాన్న ఫౌండేషన్ అధ్వర్యంలో చేయూతని అందించారు. వివరాల్లోకి వెళితే..మండల పరిధిలోని అంగడిరైచూర్ గ్రామానికి చెందిన నీలి వీరమణి కుమారుడు రాములు పెద్దదిక్కుగా ఉండేవాడు. ఇటీవలే రాములు హఠాత్మరణంతో ఆ కుటుంబం పెద్ద దిక్కు కోల్పోయింది.ఈ విషయం తెలుసుకున్న అమ్మా నాన్న ఫౌండేఫన్ ప్రతినిధులు ప్రవీణ్‌కుమార్, చంద్రు, శ్రీనివాస్, నరహరి, శ్యాం, ప్రభాకర్‌గౌడ్, వెంకట్,అంజి, అశోక్, చిన్న నర్సిములు తదితరులు వీరమణి కుటుంబానికి అమ్మానాన్న ఫౌండేషన్ తరపున నిత్యవసర సరుకులతో పాటు రూ.రెండు వేల ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు.




ఫౌండేషనన అద్వర్యంలో అందించిన నిత్యవసర సరుకులు



వైద్య శిబిరంలో మందులు అందజేస్తున్న మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**ఘట్‌కేసర్, డిసెంబరు21, ప్రభాతవార్త:** పేదలకు అందిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ సర్కిల్ ఇడబ్ల్యుఎస్‌కాలనీలోని స్వామివివేకానంద కమ్యూనిటీహాలు ఆవరణలో ఆదివారం నీలిమ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా వెంకటాపూర్ నీలిమ ఆసుపత్రి వైద్యులు సాధారణ వ్యాధులు, ఎముకలు, స్త్రీ, నేత్ర సంబంధిత సమస్యలకు దాదాపు 500 మందికి పరీక్షలు జరిపి అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఘట్‌కేసర్ మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్ విచ్చేసి శిబిరాన్ని సందర్శించి రోగులకు మందులు అందజేసి వారితో మాట్లాడారు. నీలిమ ఆసుపత్రిలో 50 శాతం రాయితీ కార్డు పొందిన వారికి సగం ధరకు వైద్యం, మందులు అందిస్తారని ప్రజలు వినియోగించుకోవాలని ఆమె సూచించారు. నీలిమ 9 కార్డు ద్వారా గర్భిణీలకు సాధారణ ప్రసవం వైద్య ఖర్చు తక్కువగా అయ్యేలా చికిత్స అందిస్తారని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో నీలిమ ఆసుపత్రి క్యాంపు ఇంచార్జ్ ఎడ్ల భరత్‌రెడ్డి, మాజీ వార్డుసభ్యులె బర్ల దేవేందర్, ఇడబ్ల్యుఎస్‌కాలనీ అధ్యక్షులు కేశవపట్నం అంజనేయులు, కార్యదర్శి శశిధరణ్, నాగభూషణంచారీ, రవి, దంతూరి గోపాల్‌గౌడ్, పవన్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

### గ్రామాల అభివృద్ధికి నిధులు లేక
## చేతులెత్తేసిన సర్కార్..
-ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

**వికారాబాద్, డిసెంబరు21, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి నిధులు లేక చేతులెత్తేసిందని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కొండా బాలకృష్ణారెడ్డి ఫంక్షన్ హాల్లో బీజేపీ మద్దతుదారులైన, నూతనంగా ఎన్నికైనా పలు గ్రామాల సర్పంచ్‌లను జిల్లా స్థాయి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి మరిచి, అన్ని వర్గాలప్రజల ను చేసిందన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా రోజుకు రూ.300 లు పెంచి వారికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. గతంలో ఉపాధి హామీ ప నులు చేసినా కూలీలకు చేతికిడబ్బులు రాకపోవడంతో మధ్యవర్తులు ఖాజే అవకాశం ఉండేదన్నారు. ప్రస్తుతం కూలీల ఖాతాల్లో డబ్బులు నేరుగా జమ చేయడంతో ఎలాంటిఅవకతవకలకు ఆస్కారం లేదన్నారు. ప్రతి కుటుంబానికి రూ.50 వేల నుంచి రూ.లక్ష వరకు కేంద్ర ఇస్తున్న నిధులు అందున్నాయని అన్నారు.పార్టీలో సోషల్ మీడియా చురుకుగా పని చేయక పోవడంతో అభివృద్ధి పథకాలు బయటకు రావడం లేదన్నారు. చేసిన పనిని ప్రజల్లోకి తీసుకెళ్లేసరైన నాయకులు లేరని అసహనం వ్యక్తం చేశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కన్వీనర్ ప్రహ్లాద్ రావు, జిల్లా మాజీ అధ్యక్షులు సదానందెడ్డి, మాధవరెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి వడ్ల నందు,నాయకులు బుచ్చిరెడ్డి, కేపీ రాజు, శివరాజ్, తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్‌కు నివాళులు అర్పించి ప్రమాణం చేస్తున్న వెంకటేశ్, అరుణ్‌కుమార్

## రిజర్వేషన్లతోనే బలహీనవర్గాలకు పదవులు

**ఘట్‌కేసర్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగపీఠికలోని స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అందరికి అందాలని బీబీనగర్ మండలం ముగ్దుంపల్లి వార్డుసభ్యులు వై.వెంకటేశ్ అన్నారు. ఘట్‌కేసర్‌లో ఆదివారం ప్రబుద్ధభారత్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లడానికి 245వ వారం నిత్యపూల మాళ కార్యక్రమం నిర్వహించారు. పిబిఐ మేడ్చల్ జిల్లా సమన్వయకర్త ఎం.అరుణ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వార్డుసభ్యులు వెంకటేశ్ విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా భారత రాజ్యాంగం రచించిన అంబేద్కర్ రిజర్వేషన్లు, మహిళాఅభ్యున్నతి, సమాజంలో సమానత్వం కోసం చేసిన కృషిని కొనియాడారు. అంబేద్కర్ మనుస్మూర్తిని దహనం చేసి 99 సంవత్సరాలు గడుస్తున్న సందర్భంగా ఇక్కడ మనుస్మూర్తి దహనం ఎందుకు జరుపుకోవాలనే దానిపై అరుణ్‌కుమార్ ప్రాముఖ్యతను తెలియజేశారు. అనంతరం అందరూ రాజ్యాంగపీఠికపై ప్రమాణం చేశారు.

# మాట నిలబెట్టుకునేలా పనులు చేస్తాం

..చందనవెల్లి సర్పంచ్ నవనీత స్వామి
..గ్రామాభివృద్ధిలో సర్పంచ్ పాత్ర కీలకం
..గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ మధుసూదన్ రెడ్డి




సమావేశంలో మాట్లాడుతున్న మధుసూదన్ రెడ్డి

**షాబాద్, డిసెంబరు21, ప్రభాతవార్త :** గ్రామాభివృద్ధిలో సర్పంచ్ ల పాత్ర కీలకమని, పల్లెలను అభివృద్ధిపరిచి ఆదర్శంగా తీర్చిదిద్దాలని గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి అన్నారు. షాబాద్ ఆదివారం మండల పరిధిలోని చందన్వెల్లి గ్రామంలో సర్పంచ్ చేవెళ్ల నవనీత స్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ అభినందన సభ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం సిఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. సర్పంచులు గ్రామాల్లో ప్రజలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలన్నారు. అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించినప్పుడే సర్పంచులు ప్రజల మన్ననలు పొందగలుగుతారని తెలిపారు. సర్పంచులు ప్రజల మన్ననలు చూరకొనేలా ఉండాలి అన్నారు. చందనవెల్లి గ్రామస్తులు ఎంతో నమ్మకంతో తనను గ్రామ సర్పంచిగా గెలిపించారని, వారి నమ్మ కాన్ని వమ్ము చేయకుండా గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానని గ్రామ నూతన సర్పంచ్‌గా ఎన్నికైన చేవెళ్ల నవనీత స్వామి అన్నారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ మధుసూదన్ రెడ్డిల సహకారంతో త్వరలోనే గ్రామంలోని సమస్యలన్నీ పరిష్కరించి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు. గ్రామంలోని సమస్యలపై తన కు పూర్తి అవగాహన ఉందని, డబ్బులు సంపాదించుకోవడం కోసం తాను పదవిలోకి రాలేదని, గ్రామఅభివృద్ధి తన లక్ష్యమని చెప్పారు.

గ్రామస్తులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ గ్రామ సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. తన గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, నూతనంగా గెలిచిన సర్పంచులు ప్రభాకర్రెడ్డి, రాజేందర్రెడ్డి, నాయకులు మీరంపల్లి వెంకటేష్, నర్సింహారావు, వేమారెడ్డి, యాదయ్య, సుభాష్ రెడ్డి, చాకలి శ్రీశైలం, రాఘవాచారి, రమేష్, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అటు ఇటు అయినా పొరపాటు లేదోయ్

-రసవత్తరంగా రావులపల్లి రాజకీయం
-గెలిచిన సర్పంచ్...ఓడిన అభ్యర్థులకు విందు బోజనం
-రావులపల్లిలో రెండు వర్గాలుగా విడిపోయి దావత్‌కు హాజరు



రావుపల్లి సర్పంచ్ రామచంద్రయ్యను ఘనంగా సన్మానించిన ముడిమ్యాల సహకార సంఘం మాజీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి

**చేవెళ్ల, డిసెంబరు 21, ప్రభాతవార్త :** ఎన్నికల హడావిడితో గ్రామాలలో నియకులు నిద్రలేకుండా గడిపి ఓటర్లను ప్రసన్నం చేసు కునేందుకు చేసిన ఎత్తులు వర్ణానీతం. చేవెళ్ల మండలంలో 25 గ్రామ పంచాయతీలో సర్పంచులు పోటా పోటీగా తమ ప్రచారం నిర్వహించుకున్నారు. రెండు గ్రామ పంచాయతీలైన మీర్జాగూడ, చన్‌వల్లి గ్రామ పంచాయతీ సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మిగిలిన 23 గ్రామ పంచాయతీలకు మాత్రం నువ్వా.నేనా..అన్నట్టు పోటీ పడ్డారు. ఇదిలా ఉండగా చేవెళ్ల మండలం రావులపల్లిలో మాత్రం రాజకియం రసవత్తంగా మారింది. రావులపల్లి గ్రామ పంచాయతీకి మాజీ సర్పంచులైన రామచంద్రయ్య, కెసారం శ్రీనివాస్‌లు పోటీ పడ్డారు. పోటి మాత్రం నువ్వా..నేనా అన్న చందంగా సాగింది. ఇద్దరు మాజీ సర్పంచులు కావడంతో గ్రామంలోని ప్రజలు రెండు వర్గాలుగా చిలిపోయి మరి ప్రచారం చేసారు. సాగిన ఉత్కంఠ పోరులో మాజీ సర్పంచ్ రామచంద్రయ్య మళ్లీ సర్పంచ్‌గా ఈ నెల 14న జరిగిన పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించారు. రావులపల్లి సర్పంచ్‌గా విజయం సాధించిన రామచంద్రయ్య ఆదివారం తన వర్గంకు గ్రామ శివారులో విందు భోజనం ఏర్పాటు చేశారు. గ్రామంలోని తన వర్గంతో పాటు తనకు ఓటు వెసి గెలిపించిన ఓటర్లుకు మండలంలోని నాయకులకు కూడ మందు, విందు భోజనం ఏర్పాటు చేశారు. ఇందుకు గ్రామంలోని సర్పంచ్ రామ చంద్రయ్య వర్గం మొత్తం హాజరై భోజనం చేసి మందు పార్టీలో ఎంజాయ్ చేశారు. ఇదిలా ఉండగా ఒడిన సర్పంచ్ అభ్యర్థి మాజీ సర్పంచ్ కేసారం శ్రీనివాస్ కూడ తన వర్గంకు ఆదివారం రోజనే విదు ఏర్పాటు చేయడం చర్చాంశానీయంగా మారింది. గెలిచిన సర్పంచ్ రామచంద్రయ్య వర్గం దావత్ చేసు కుంటేంటే ఒడిన వర్గం ఖాళీగా ఎందుకు ఉండాలని ఉద్దేశ్యంతో ఓడిన సర్పంచ్ అభ్యర్థి మాజీ సర్పంచ్ కేసారం శ్రీనివాస్ గ్రామ శివారు ప్రాంతంలోని ఫాంహౌజ్‌లో తన వర్గంకు దావత్‌ను ఏర్పాటు చేసిన తన వర్గం నేను ఉన్నామీకంటూ భరోసా నిచ్చారు. తనకు ఓటు వెసి తన వెంట ఉన్న వర్గంను కాపాడుకునేందుకు దావత్‌ను ఓడిన సర్పంచ్ ఏర్పాటు చేస్తే, గెలిచిన సంతోషంతో తనకు ఓటు వెసి గెలిపించిన ఓటర్లకు తన మద్దతు దారులకు దావత్‌ను గెలిచిన సర్పంచ్ రామచంద్రయ్య ఇవ్వడంతో మండలం లో తీవ్ర చర్చ జరిగింది. ఎన్నికల వాతవారణం ముగిసిన రావల పల్లిలో మాత్రం రాజకీయం వెడెక్కుతోంది రావులపల్లి గ్రామంలో రెండు వర్గాలుగా చీలిపోయి ఓ వర్గం ఓడిన సర్పంచ్ కేసారం శ్రీనివాస్ ఇచ్చిన విందుకు, మరో వర్గం గెలిచిన సర్పంచ్ రామ చంద్రయ్య ఇచ్చిన విందులో పాల్గొన్నారు.ఇలా రెండు వర్గాలు ఒకే రోజు మందు విందు దావత్‌లకు వెళ్లడంతో రాజకీయం మరింత వేడెక్కుతుంది.

# బిఆర్ఎస్ జిల్లా అధ్యక్ష పదవికి ఆనంద్ అనర్హుడు...

-సొంతూరిలో సర్పంచ్‌ను గెలిపించుకోని ఆనంద్
-వచ్చే ఎన్నికల్లో ఆనంద్‌పై పోటీ చేసి ఎమ్మెల్యే అవుతా..
-బీజేపీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ వడ్ల నందు

**వికారాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త :** బిఆర్ఎస్ జిల్లా అధ్యక్ష పదవి కి మెతుకు ఆనంద్ అనర్హుడని, అతని సొంత ఊరిలో సర్పంచ్‌ను సైతం గెలిపించుకోలేదని బీజేపీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ వడ్ల నందు అన్నారు. ఆదివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని కొండా బాల కృష్ణ రెడ్డి గార్డెన్ లో విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వికారాబాద్ జిల్లాలో సర్పంచ్ ఎన్నికలో బీజేపీ సత్తా చాటిందన్నారు. తాను బీఆర్ఎస్ పార్టీలో ఉన్నపుడు ధారూరు మండలంలోని 25 గ్రామాల సర్పంచులకు గా ను 17 మంది గెలుపొందారని, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఆనంద్ తమ శ్రమ ను,వనరుల ను దోపిడీ చేశారని మండిపడ్డారు. గడిచిన సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆనంద్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి గుండు సున్నా దక్కిందని, ఒక వార్డు మెంబర్ కూడా గెలువలేదన్నారు. ఆనంద్ ఎమ్మెల్యే గా ఉన్నపుడురూ.400 కోట్లు సంపాదించుకొని ప్రజల ను పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించారు. మీతో నే ను కార్యక్రమం అంటూ గ్రామాల్లోకి వచ్చి ప్రజల ను జైళ్లకు పంపిన ఘనత మాజీ ఎమ్మెల్యే ఆనంద్ కు దక్కిందన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఆనంద్‌పై, ఇతర ప్రత్యర్థులపై బీజేపీ అభ్యర్థిగా బరిలో దిగి ఎమ్మెల్యేగా గెలుపొందుతానని ధీమా వ్యక్తం చేశారు. గతంలో బీఆర్ఎస్ సర్పంచ్ ల ు బిల్లులు రాకుండా వేదించారని నిప్పులు చెరిగారు. వికారాబాద్ జిల్లాలోని సర్పంచ్ ఎన్నికలో పోటీ కాంగ్రెస్,బిజెపి మధ్య జరిగిందని, బీఆర్ఎస్ మధ్య జరుగలేదని అన్నారు. స్వతంత్ర అభ్యర్థులుగా గెలిచిన వారిని బీఆర్ఎస్ ఖాతాలో వేసుకుంటుదని ఆరోపించారు.

మాజీ ఎమ్మెల్యే ఆనంద్ సొంత గ్రామం కేరెల్లి నుంచి ఎన్ని వార్డు మెంబర్స్ గెలిచారో తెలుసుకొని పార్టీ అధిష్టానం గ్రహించి జిల్లా అధ్యక్ష పదవి నుంచి తొలగిస్తే జిల్లాలో పార్టీ బతికి బట్టకడుతుందని ఉద్ఘాటించారు. త్వరలో జరుగనున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు బరిలో దిగి అధ్యక్ష పీఠాలను కైవసం చేసుకుంటుందని ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు మాధవ్ రెడ్డి, నాయకులు రాజు నాయక్, తదితరులు పాల్గొన్నారు.



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ వడ్ల నందు

## కాంగ్రెస్‌లోకి లాల్‌సింగ్‌తాండ సర్పంచ్
ఆహ్వానించిన ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

**కుల్కచర్ల డిసెంబరు 21 ప్రభాతవార్త:** వేనుపడ్డ గ్రామాలను అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో లాల్‌సింగ్ తాండ గ్రామ పంచాయతీ నుండి శ్రీనివాస్ నాయక్ ఇండిఎండెట్‌గా పోటి చేసి సర్పంచ్‌గా గెలుపొందారు. అదివారం కుల్కచర్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మార్కెట్ కమిటి ఛైర్మన్ ఆంజనేయులు,డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు భీంరెడ్డి, ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కాండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.నూతన సర్పంచ్‌గా ఎన్నికైన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.గ్రామ అభివృద్ధి కొరకు కృషి చేస్తూ.. ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి జిల్లా డైరెక్టర్,పిఎసిఎస్ ఛైర్మన్ కనకం మొగులయ్య, మాజి ఎంపిటిసి రాంలాల్ నాయక్,వెంకటయ్య గౌడ్ తదిరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరిన తాల్‌సింగ్‌తాండ్ సర్పంచ్ శ్రీనివాస్ నాయక్

## ముగిసిన వాలీబాల్ పోటీలు

**తలకొండపల్లి డిసెంబరు 21,ప్రభాత వార్త :** తలకొండపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత రెండు రోజులుగా జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు ఘనంగా జరిగాయి, అమెరికా తెలుగు అసోసియేషన్ వారు గ్రామీణ ప్రాంతాలలోని బాల బాలికలలో క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించాలనే ఉద్దేశంతో నిర్వహించిన ఈ జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలలో బాలికల విభాగంలో ఖానాపూర్ విద్యా ర్థులు ప్రథమ స్థానంలో నిలిచారు. తమ విద్యార్థుల విజయం పట్ల ఖానాపూర్ ప్రధానోపాధ్యాయులు చంప్ల నాయక్, శినిగి సాయితేజ, ఉపాధ్యాయ బృందం మరియు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు .



## అంత్యక్రియలకు ఆర్థిక సాయం

**కుల్కచర్ల ,డిసెంబరు 21 ప్రభాతవార్త:** పేద కుటుంబాలకు అండగా ఉంటామని పిఎన్‌పిఎస్ వ్యవస్థపక అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్, బిజెపి యువ నాయకులు జరుపుల మోహన్ అన్నారు. అదివారం మండల పరిధిలోని ఘణపూర్ గ్రామానికి చెందిన బూరం నర్సయ్య మృతి చెందడంతో విషయం తెలుసుకున్న పిఎన్‌పిఎస్ వ్యవస్థపక అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్, బిజెపి యువ నాయకులు జరుపుల మోహన్ బూరం నర్సయ్య కుటుంబాని పరామర్శించి అంత్యక్రియాల నిమిత్తం రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి పేద కుటుంబానికి అండగా ఉంటమని అన్నారు.ఈ కార్యక్రమంలో రాంచద్రయ్య, సాయిలు, కిష్టయ్య,వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న నేతలు

## విద్యార్థిదశలో క్రీడలు ఎంతో అవసరం

**మొయినాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త :** విద్యార్థి దశలో క్రీడలు ఎంతో అవసరమని, విద్యార్థుల ఎదుగుదలకు, మనసిక వత్తిడిని తగ్గించేందుకు ఎంతో దోహదం చేస్తాయన్నారు, మొయినాబాద్ మండల కేంద్రంలో ఉన్నటుంవటి ఛాలెంజర్ పాఠశాలలో 2025, 2026 కార్నివాల్ కార్యాక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యాక్రమానికి ముఖ్య అతిధిగా మొయినాబాద్ మండల విద్యాధికారి మల్లయ్య ముఖ్య అతిధిగా హాజరయ్యారు, ఈ సంద ర్బంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకత నైపుణ్యత వెలికి తీసేం దుకు విద్యతోపాటు క్రీడా శక్తిని పెంపొం దించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్యార్థులకు కేవలం ఉన్నత విద్యను అందించడమే కాకుండా వారికి నైపుణ్యం ఉన్న క్రీడల్లో వారిని ప్రోత్సహించాలన్నారు, ఛాలెం జెర్ పాఠశాల నుండి వివిధ క్రీడల్లో రాష్ట్రస్థాయి క్రీడల్లో విద్యార్థులు పాల్గొన్నరని పాఠశాల యాజమాణ్యాన్ని ఈ సందర్భంగా అభినందించారు, ప్రతి పాఠశాలకు సోంత క్రీడా మైధానం ఎంతో అవసరమన్నారు, విజ్ఞానంతో పాటు సాంకేతిక రంగాల్లో ప్రోత్సహించాలని, అది వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు, విద్యార్థుల కోసం పాఠశాలలో ఏర్పాటుచేసిన పలు క్రీడల్లో ఆయనే స్వయంగా పాల్గొని విద్యార్థులను అల్లరింపజేశారు, విద్యార్థులతో మాట్లాడుతూ తల్లిదండ్రి నమ్మకాన్ని వమ్ముచేయకుండా జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరాలని, కన్నవారికి, గురువులకు మంచి పేరుప్రఖ్యాతలు తీసుకురావాలని విద్యార్థులకు తెలియజేశారు, అనంతరం ఎం.ఈ.వో ను స్కూల్ యాజమాణ్యం సన్మణించారుఈ కార్యాక్రమంలో సహాయత ట్రస్ట్ సీఈవో సయ్యద్ అనిజుద్ధీన్, ట్రెజరర్ గౌరి పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తధితరులు పాల్గొన్నారు.




## నర్సరీ పనులు వేగవంతం చేయిస్తున్నాం

**కుల్కచర్ల డిసెంబర్ 21 ప్రభాతవార్త:** నర్సరి పనులు వేగవంతగా జరిగేలా చర్యలు తీసుకుంటామని సర్పంచ్ చంద్రభూపాల్ రావు అన్నారు. అదివారం మండల పరిధిలోని ముజాహిద్‌పూర్ గ్రామంలోని నర్సరి మొక్కల పెంపకం కోసం ట్రాక్టర్ల సహాయంతో మట్టిని ఏర్పాటు చేశారు.అనంతరం మార్కెట్ కమిటి ఛైర్మన్ ఆంజనేయులుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చంద్రభూపాల్ రావు మాట్లాడుతూ..నర్సరి మొక్కల పెంపకంపై దృష్టిసారించి పనులు వేగవంతగా జరిగేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సినియర్ నాయకులు భీమయ్య, వార్డు సభ్యులు భాస్కర్, నాయకులు బాలకృష్ణ,కృష్ణయ్య, పోమలింగం, యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.



నర్సరి పనులను పరిశీలిస్తున్న సర్పంచ్ చంద్రభూపాల్ రావు

## బిజెపి,కాంగ్రెస్ నాయకులకు బిఆర్ఎస్ కండువా

**రంగారెడ్డి, (శంషాబాద్), డిసెంబరు 21 (ప్రభాతవార్త) :** శంషాబాద్ మండల పరిధిలోని ముచ్చింతల్ గ్రామానికి చెందిన బిజెపి, కాంగ్రెస్,నాయకులు ఆదివారం మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మరియు రాజేంద్రనగర్ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి, అధ్యక్షులు మోహన్ రావు, మాజీ ఎంపీపీ జయమ్మ శ్రీనివాస్, డిసిసిపి డైరెక్టర్ సతీష్, సర్పంచ్ అభ్యర్థి రాఘవేందర్, ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ అల్లం రవి గౌడ్, మాజీ వార్డ్ మెంబర్ చాకలి లక్ష్మణ్, వడ్డే విజయ్, అల్లం యాదయ్య గౌడ్, జొన్నాడ యాదగిరి, దేవరశెట్టి నరసింహ, యాదయ్య, కందుకూరి రాఘవేందర్ గౌడ్, బిక్షపతి, రాకేష్, ఎండి రజాక్, సికిందర్,యాదగిరి, అల్లం శివ, యూసఫ్,సలీం, ఇబ్రహీం, హనీఫ్,ఫయాజ్,చాన్, కావలి కుమార్, కత్తుల చంద్రయ్య, కత్తుల విజయ్, కత్తుల వంశీ, తదితరులు.



# ప్రాణం మీదికి తెచ్చిన పరిశ్రమ..



ఊపిరితిత్తుల వ్యాధితో కార్మికుడు అస్వస్థత



పరిశ్రమ ఎదుట ఆందోళన చేస్తున్న కార్మికులు

**షాద్‌నగర్, డిసెంబరు 21, ప్రభాతవార్త :** నిత్యం కాలుష్యాన్ని నింపే పౌడర్.. ఊపిరితిత్తులను పాడు చేసే కెమికల్స్.. వీటి మధ్య కార్మికులు పనిచేయాలి.. కానీ కార్మికుల రక్షణకు ఎలాంటి చర్యలు ఉండవు.. వాళ్ల ఆసుపత్రిలో పడి ఆరోగ్యం క్షీణించినా పట్టించుకునేవారు కనిపించరు.. ఫరూక్ నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామ పరిధిలోని మహి గ్రాంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ తీరు ఇది. వీరి తీరు కారణంగా ఓ అభాగ్యుడు ఊపిరితిత్తుల వ్యాధితో ఆసుపత్రిపాలయ్యాడు. ప్రాణం మీదికి తెచ్చుకొని మృత్యువుతో పోరాడుతున్నాడు. అయినా పరిశ్రమ నిర్వాహకులు అతని ఆరోగ్యాన్ని పట్టించుకోకపోవడంతో బాధితుడి కుటుంబ సభ్యులు, బంధువులు ఆదివారం పరిశ్రమ ముందు ఆందోళనకు దిగారు.

వివరాల లోకి వెళితే..

ఇది దారుణం..

మండలంలోని ఎలికట్ట గ్రామానికి చెందిన శివలింగం గత కొన్నేళ్లుగా మొగిలిగిద్ద పరిధిలోని మహి గ్రాంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. ఐదేళ్ల క్రితం ఉద్యోగంలో చేరిన ఈ యువకుడు ఏడాదిగా ఆరోగ్యం క్షీణించి ప్రస్తుతం ఆసుపత్రి పాలయ్యాడు. కుటుంబ సభ్యులు అతనికి మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించగా ఇప్పటికీ 40 లక్షల రూపాయలు ఖర్చయింది. మరో 30 లక్షలు అయితే కానీ ఇతని కుటుంబం బాగుపడే పరిస్థితి లేదు. కానీ పరిశ్రమ ఇప్పటిదాకా అతనికి ఒక్క రూపాయి కూడా చెల్లించలేదు. హెల్త్ కార్డు కింద 2 లక్షలు మాత్రమే రాగా, ఈ పరిశ్రమలో కార్మికుల పేరు మీద ఈపీఎఫ్ గాని మరి సౌలభ్యాలు గానీ ఏర్పాటు చేయలేదు. దీనితో అతని కాపాడుకునేందుకు కుటుంబ సభ్యులు నాన్న అవస్థలు పడుతున్నారు. ఆందోళనలో పాల్గొన్న అతని సోదరుడు శ్రీశైలం మాట్లాడుతూ పరిస్థితి పూర్తిగా దారుణంగా ఉందని, మా తమ్ముడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారని అతను బాగుపడకపోతే కుటుంబం రోడ్డున పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమ చుట్టూ కాపాడాలని తిరుగుతున్న తమ గోడు ఎవరూ పట్టించుకోవడంలేదని అన్నారు. అందుకే కుటుంబ సభ్యులు, గ్రామస్తుల సహకారంతో పరిశ్రమ ముందు ఆందోళన చేపడుతున్నట్లు తెలిపారు. పరిశ్రమ కారణంగానే ఆరోగ్యం క్షీణించినప్పటికీ పరిశ్రమ నిర్వాహకులు ఏమాత్రం పట్టించుకోకపోవడం దారుణం. ఈ బాధితుడికి వెంటనే సహకరించి అతని ప్రాణాలు కాపాడాలని గ్రామస్తులు ముక్తకంతంతో కోరుతున్నారు.



ఆలయ ప్రాంగణంలో కూచిపూడి నృత్యం చేస్తున్న కళాకారులు

## ఆకట్టుకున్న కూచిపూడి కళాకారుల ప్రదర్శన

**ఘట్‌కేసర్, డిసెంబరు 21, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ సర్కిల్ ఎదులాబాద్‌లోని శ్రీగోదాసమేత మన్నారురంగనాయకస్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలు వేడుకగా జరుగుతున్నాయి. ఉదయమే భక్తులు పెద్దసంఖ్యలో వచ్చి ఆలయం చుటూ ప్రదక్షణలు చేసి స్వామి, అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.ఆలయ ధర్మకర్తలు, భక్తులు తిరుప్పావై 6వ పాశురము పఠించారు. ఉత్సవాలలో భాగంగా 6వ రోజు ఆలయ ప్రాంగణంలో 35 మంది కళాకారులు కూచిపూడి ప్రదర్శన నిర్వహించారు. కూచిపూడి నృత్యకారుల ప్రదర్శన అందరిని ఆకట్టుకున్నది. ఆదివారం కావడంతో హైదరాబాద్ నగరం నుంచి భక్తులు ఎదులాబాద్ చేరుకొని రంగనాయకస్వామిని దర్శించి నృత్య ప్రదర్శనను తిలకించి అభినందించారు. భక్తులకు ధర్మకర్తలు అన్నప్రసాద వితరణ చేశారు.

## జగత్‌జననికి జన నీరాజనం

**పాపన్నపేట, డిసెంబరు 21 ప్రభాతవార్త:** భక్తుల కోరికలు తీర్చే కొంగు బంగారు తల్లిగా విరాజిల్లుతున్న జగత్‌జననికి సన్నిధి జననీరాజనంగా మారింది. ఆదివారం ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గా మాతను దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అర్చనలు, నిర్వహించి. తమ తమ మొక్కులు చెల్లించుకున్నారు. ముందుగా మంజీరా మడుగులో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారిని దర్శించు కునేందుకు క్యూలైన్లలో వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది.

## ప్రజల రుణం తీర్చుకుంటాం

**షాద్‌నగర్, డిసెంబరు 21, ప్రభాతవార్త :** షాద్‌నగర్ నియోజక వర్గంలో స్థానిక ఎన్నికలలో గెలుపొందిన సర్పంచ్ మరియు ఉప సర్పంచ్‌లను సర్దార్ సర్వాయి పాపన్న గౌడ యువజన సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని కన్వెన్షన్ హాల్లో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గెలుపొందిన సర్పంచ్‌లు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్ర పటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమపై నమ్మకంతో గెలిపించిన గ్రామ ప్రజలకు ఎల్లపుడు రుణపడి ఉంటామని అలాగే గ్రామ పంచాయతీ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తామని అన్నారు. అలాగే గ్రామాల్లో అన్ని కులాలకు సంబంధించి కమ్యూనిటీ హాల్‌లు ఏర్పాటు చేస్తామని, గౌడ సోదరుల అభివృద్ధికి తమ వంతు కృషి ఎల్లపుడు ఉంటుందని అన్నారు. అనంతరం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ యువజన సంఘం అధ్యక్షుడు ఎడ్ల శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ.. గౌడ సోదరుల అభివృద్ధి కోసం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ యువజన సంఘం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని, పాపన్న గౌడ ఆశయాలను నెరవేర్చేందుకు అహర్నిశలు కృషి చేస్తామని అన్నారు. స్థానిక ఎన్నికలలో గెలిచిన గౌడ సోదరులు తమ గ్రామ అభివృద్ధితో పాటు గౌడన్నల అభివృద్ధి తోడ్పడాలని కోరారు. అనంతరం గెలుపొందిన గౌడ సర్పంచ్ ఉప సర్పంచ్‌లను శాలువ, పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విజయ్ గౌడ్, అశోక్ గౌడ్, సుధాకర్ గౌడ్, శేఖర్ గౌడ్, నర్సింలు గౌడ్, భాను చందర్ గౌడ్, విజయ్ కుమార్ గౌడ్, శివ శంకర్ గౌడ్, అభిలాష్ గౌడ్, రాజేందర్ గౌడ్, రామక్రిష్ణ గౌడ్,ప్రవీణ్ గౌడ్ ఉదయ్ గౌడ్, గోపాల్ గౌడ్, మణి గౌడ్, సుధాకర్ గౌడ్, సందీప్ గౌడ్, రంజిత్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, సురేష్ గౌడ్, శ్రవణ్ గౌడ్, శ్రీధర్ గౌడ్, చందు గౌడ్ మరియు గౌడ యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.



సర్పంచ్, ఉప సర్పంచ్‌లను సన్మానిస్తున్న గౌడ సంఘం నేతలు




## అను నేను.. అంతఃకరణశుద్ధిగా

(మొదటి పేజీ తరువాయి)

వీరందరికీ ప్రమాణ స్వీకారం చేయించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. స్థానికంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఈ ప్రమాణ స్వీకారానికి హాజరు అయ్యే అవకాశం ఉంది. ప్రమాణస్వీకారానికి సంబంధించి పోలీసులు భారీ బందోబస్తు నిర్వహిస్తున్నారు. గత సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ 102 స్థానాల్లో విజయం సాధించి భారీ ఆధిపత్యాన్ని చాటగా, ఈసారి అధికార కాంగ్రెస్ పార్టీ విజయ డంకా మోగించింది. ఫలితంగా 65 స్థానాలకు బీఆర్ఎస్ పరిమితమైంది.

**కొత్త పాలకులపై ఆశలు..**

సర్పంచ్‌ల పదవీకాలం పూర్తయి ఏడాది కావస్తుంది. ఈ క్రమంలో గ్రామాల్లో పాలన వ్యవస్థ లేక సమస్యలు చుట్టుముట్టాయి. పారిశుధ్య సమస్యలు, కాలుష్య సమస్యలు, రహదారుల అస్తవ్యస్త పరిస్థితి గ్రామీణ ప్రాంతాలను వేధిస్తున్నాయి. కొత్త సర్పంచులు అధికారంలోకి వస్తే ఈ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని గ్రామస్తులు ఆశిస్తున్నారు. అదేవిధంగా కొత్తగా ఏర్పాటు అయిన చాలా గ్రామపంచాయతీలో సొంత భవనాలు లేక పాఠశాల గదులు, అంగన్వాడి కేంద్రాలు, ప్రైవేటు భవనాలలో గ్రామపంచాయతీ కొనసాగుతోంది. ప్రభుత్వం కొత్త భవనాలను నిర్మించి పంచాయతీలకు వైభవాన్ని తీసుకురావాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఎన్నికల్లో పెరుగుతున్న ప్రలోభాల కారణంగా సామాన్యులు ఈసారి పోటీకి దూరంగా ఉన్నారు. గతంలో సర్పంచ్ గా పనిచేసిన వాళ్లు కూడా పంచాయతీలకు నిధులు లేక చేసిన పనులకు డబ్బులు రాక అప్పుల పాలయ్యారు. అందుకే ఈసారి పోటీకి దూరంగా ఉన్నారు. ఒక్కో గ్రామంలో 5 వేలతో మొదలుపెట్టి 15వేల వరకు ఒక్కో ఓటర్ కు పంపిణీ చేసిన దాఖలాలు నియోజకవర్గంలో ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఎన్నికల్లో పోటీ చేయడం అనేది సామాన్యుడికి భారమే అని చెప్పాలి. అందుకే సామాన్యులు ఎవరు కూడా ఈసారి సర్పంచ్ ఎన్నికలలో పోటీ పట్ల ఆసక్తి చూపలేదు. రిజర్వేషన్ల కారణంగా ఒకే కుటుంబం నుంచి గెలుస్తున్న వారికి కూడా మరోసారి అవకాశం లభించలేదు. దీనితో వారు తమకు నచ్చిన సర్పంచులకు మద్దతు ఇవ్వడం మాత్రమే చేశారు. మొత్తానికి కొత్త సర్పంచ్ల రాకతో గ్రామీణ ప్రాంతాలకు కొత్త శోభచే కోరుతుందని జనం నమ్ముతున్నారు. వారి ఆశలు ఒమ్ము చేయకుండా సమస్యలపై దృష్టి సారించాల్సిన బాధ్యత కొత్త సర్పంచ్ల పై ఉంది.



గోపాల్‌రెడ్డి

**గ్రామపంచాయతీ భవనం లేదు..**

ఫరూక్‌నగర్ మండలం ఉప్పరిగడ్డ గ్రామపంచాయతీ సర్పంచ్ చందు నాయక్ మాట్లాడుతూ మొదటిసారి తాను సర్పంచ్ గా చేస్తున్నానని అంతకుముందు తన సతీమణి ఇదే గ్రామానికి సర్పంచ్ గా సేవలు అందించాలని గుర్తు చేశారు. గ్రామంలో పంచాయతీ భవనం లేదని దానిని నిర్మిస్తానని స్పష్టం చేశారు. గ్రామంలో సిసి రోడ్లు పరిశుద్ధ నిర్వహణ సరిగా లేదని వాటిని పూర్తి చేస్తానని తెలిపారు.



శమీమ్ బేగం

**మా ఊరికి బ్రిడ్జ్ లేక ఇబ్బందులు..**

మా ఊరిలో వాగు ప్రవహిస్తే మా గ్రామానికి ఇతర గ్రామాలతో సంబంధాలు తెగిపోతాయని నూతనంగా ఏకగ్రీవంగా ఎంపికైన సర్పంచ్ జి గోపాల్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అయ్యవారిపల్లి గ్రామంలో వాగుపై వంతెన ప్రధాన సమస్యగా మారిందని ఈ వంతెనను నిర్మించేందుకు స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో ముందుకు సాగుతానని స్పష్టం చేశారు. ఎన్నికల్లో వంతెన నిర్మాణం పూర్తి చేస్తానని చెప్పినందుకే అన్ని పార్టీలు స్వచ్ఛందంగా తనను ఏకగ్రీవంగా సర్పంచ్ గా ఎన్నుకున్నారని తన ఏకైక లక్ష్యం వంతెన నిర్మాణం చేయడం అని అన్నారు.

**ఇచ్చిన హామీలను నెరవేర్చుతా..**

పంచాయతీ ఎన్నికల్లో ప్రజలకు చేసిన వాగ్దానాలను నిలబెట్టుకుంటానని హామీలను నెరవేర్చుతానని పీర్లగూడ గ్రామ మహిళా సర్పంచ్ షమీం బేగం తెలిపారు. గ్రామస్తుల సహకారంతో సర్పంచ్ అయ్యానని ముందుగా వాటర్ ఫిల్టర్ ఏర్పాటు చేస్తానని ఆ తర్వాత గ్రామ మహిళల కోసం మహిళా మండలి భవనాన్ని పూర్తి చేయిస్తానని తెలియజేశారు. గ్రామ అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటానని షమీం బేగం



చందు నాయక్

## 13 పంచాయతీలకు
# సొంత భవనాల్లేవ్

### అద్దె ఇళ్లలో అరకొర వసతులు
### మాడ్గుల మండలంలో పంచాయతీ పాలకులకు సవాళ్లు




పల్లెతండాలో అంగన్‌వాడి కేంద్రంలో పాలన కొనసాగిస్తున్న పంచాయతీ భవనం

**మాడ్గుల, డిసెంబరు 21, ప్రభాతవార్త:** పల్లెల్లో కొత్త పాలకవర్గాలు ఏర్పడ్డాయి. ఈనెల 22న కొత్తగా ఎన్నికైన సర్పంచులు, వార్డుసభ్యులు కొలువుదీరనున్నారు. పాలకవర్గాలు కార్యకలాపాలు నిర్వహించేందుకు సొంత భవనాలు లేకపోవడంతో వారికి పరిపాలన భవన సమస్య తొలిస్వాగతం పలుకుతోంది. ప్రస్తుతం చిన్న అద్దెభవనాలు, పాఠశాల భవనాల నుండి కార్యకలాపాలు సాగుతున్నాయి. కొత్త సర్పంచులు పంచాయతీ భవనాల కోసం కృషి చేయాల్సి ఉంటుంది. రాష్ట్రప్రభుత్వం ప్రజలకు మెరుగైన పాలనను అందించాలనే లక్ష్యంతో 500 జనాభా కలిగిన పల్లెలను గుర్తించి గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసింది. పంచాయతీలకు సొంత భవనాలు లేకపోవడంతో ప్రజలు అధికారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మాడ్గుల మండలంలో మొత్తం 34 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఇందులో 14 పాత పంచాయతీలు ఉండేవి. 500 జనాభా కలిగిన మరో 20 గ్రామాలు నూతన పంచాయితీలుగా ఏర్పడ్డాయి. నూతనంగా ఏర్పడిన పంచాయతీలతో పాటు పాత పంచాయతీలకు కూడా భవనాల సమస్య వేధిస్తోంది. కొన్నిచోట్ల భవనాలు శిథిలావస్థలో చేరుకున్నాయి. కొత్త పంచాయతీలు లేకపోవడంతో అద్దె భవనాల్లోనూ, పాఠశాల భవనాల్లో, అంగన్వాడిలలోనూ తాత్కాలికంగా పాలన సాగిస్తున్నారు. కొన్ని గ్రామాల్లో అద్దె భవనాలు సైతం లేకపోవడంతో నూతన గ్రామపంచాయతీ కొర్రతాండ ప్రమాణస్వీకారం ఎక్కడ చేశారో చూడాలి. ప్రస్తుతం 13 గ్రామాలకు భవనాల అవసరం ఉంటుంది. జర్పులతాండ, పల్లెతాండ, అంతంపేట, రాందుగ్యల, జైరాంతాండ, కాశగూడెం, పంచాయతీలు పాఠశాల భవనాలనుండి పాలన సాగుతోంది. పాతబ్రాహ్మణపల్లి, అన్నెబోయిన్‌పల్లి, నాగిళ్ల పంచాయితీలు శిథిలావస్థలో ఉన్నాయి. వీటికి స్థలాలు ఎంపిక చేసి నిర్మాణాల కోసం ప్రభుత్వనికి ప్రతిపాదనలు పంపించాల్సి ఉంది. అదేవిధంగా ఫిరోజ్‌నగర్, గుడితాండ పంచాయతీ నిర్మాణాలు నత్తనడకన సాగుతున్నాయి. పాత బ్రాహ్మణపల్లిలో పాతభవనం సరిపోవడం లేదు. గ్రామాలలో అభివృద్ధి పనులకు పాలకవర్గాలు సమావేశాలు నిర్వహించి తీర్మానాలు చేస్తుంటారు. ఇందుకు సరిపడా భవనాలు అవసరం ఉంటుంది. అయితే నూతన పంచాయతీలు అద్దెభవనాల్లో కొనసాగుతుండటంతో అవి ఇరుకుగా ఉండి ఇబ్బందులు పడుతున్నారు. గ్రామసభ నిర్వహించాలంటే వార్డుసభ్యులతో పాటు, గ్రామస్థులు కనీసం 50 మంది హాజరైకూర్చునే విధంగా ఉండాలి. అయితే సొంత భవనాలు లేకపోవడంతో పంచాయతీ కార్యకాలపాలు నిర్వహిస్తున్న ఫకిరతాండ అద్దె భవనాల్లో ఇరుకుగా తూతూ మంత్రంగానే సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇరుకు గదులల్లో సామాగ్రి భద్రపరుచుకునేందుకు, ఫైల్స్ భద్రపరుచుకునేందుకు తలనొప్పి తప్పడం లేదు. ఇప్పటికైనా నూతనంగా ఏర్పడే పాలకవర్గాలు నూతన పంచాయతీ భవనాల నిర్మాణానికి కృషిచేసి పాలన భవనాలలో ఇబ్బంది లేకుండా పాలన కొనసాగించాలి.

# పోరులోనే కాదు.. ప్రగతిలోనూ ముందుంటాం

(మొదటి పేజీ తరువాయి)

తనపై నమ్మకముంచి గెలిపించినందుకు గ్రామస్తు లకు కృతజ్ఞతలు. వారి నమ్మకాన్ని వమ్ము చేయను..

గ్రామ సమస్యలపై దృష్టిపెడతానని గడ్డల మంజుల యాదగిరి, సర్పంచ్ అంతి రెడ్డిగూడ తెలిపారు. శాయి శక్తుల కృషి చేస్తానర్సప్పగూడలో శిథిలావస్థకు చేరుకున్న ప్రాథమిక పాఠశాల నిర్మాణాలు చెయ్యాల్సి ఉంది. రహదారి పనులు చెయ్యాలి. గ్రామపంచాయతీ అభివృద్ధి బాధ్యత నాది. గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు శాయి శక్తులకు కృషి చేస్తానని రాజేశ్వరి శ్రీనివాస్, సర్పంచ్, నర్సప్పగూడ తెలిపారు.

గ్రామపంచాయతీ సర్పంచ్‌గా గెలుపొందడం సంతోషకరంగా ఉందని హైదరాబాదు నుండి వచ్చే మేకగూడ బస్సును నందిగామ మీదుగా పునరుద్ధరించాలి. నందిగామకు రావాలంటే కొత్తూరు నుండి తిరిగి రావాల్సి వస్తోంది. విద్యార్థులు, కార్మికులు, రైతులు, అధికారులు, మహిళా సంఘాలు ఇబ్బందులు పడుతున్నారు. నిరుద్యోగ యువతి, యువకులకు ఉపాధి కల్పించటానికి కృషి చేస్తా. మేకగూడ, సంఘీగూడ, ధర్మతండా, కోయిల్ భాయ్ తండాలను అభివృద్ధి చేయించి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి శక్తివంచ లేకుండా కృషి చేస్తానని రమావత్ మారు రాజు నాయక్, సర్పంచ్, మేకగూడ తెలిపారు.

పంచాయతీకి సొంత భవనం తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తానని గోవు అంజమ్మ, సర్పంచ్, రంగాపూర్ తెలిపారు. రంగాపూర్ గ్రామ పంచాయతీకి సొంత భవనం తీసుకురావటమే తన మొదటి లక్ష్యం. ప్రస్తుం ఉన్న భవనం శిథిలావస్థకు చేరింది. వర్షం కురిస్తే కార్యాలయంలోకి నీరు పడుతోంది. అండర్ డ్రైనేజీల పునరుద్ధరణ, సాల్వెంద్రిగూడ నుండి బై పాస్ జాతీయ రహదారి ..నందిగామ వరకు బిటి రహదారి నిర్మాణం పూర్తి చేస్తా. రంగాపూర్ నుండి శ్మశానవాటిక మీదుగా పెంజర్ల వరకు బిటి రహదారి నిర్మాణం పూర్తిచేస్తా. రంగాపూర్ ను సమస్యలు లేని గ్రామంగా తీర్చిదిద్దితానన్నారు. పాఠశాలకు కొత్త భవనంపై దృష్టిపెడతానని కుమ్మరి పద్మమ్మ కృష్ణయ్య, సర్పంచ్ శ్రీనివాసులుగూడ పేర్కొన్నారు. మారుమూల గ్రామీణ ప్రాంతమైన శ్రీనివాసులుగూడ కనీస మౌలిక వసతులు లేక అల్లాడుతోంది. గ్రామంలో పంచాయతీ భవనం శిథిలావస్థకు చేరుకుంది. పాఠశాల భవనం స్లాబ్ సిమెంట్ పెచ్చులూడి పడుతున్నా ఎవరూ పట్టించుకోలేదు. వర్షం వస్తే చదువులు సాగవు. గదుల్లో నీళ్లు పడకుండా బకెట్లు ఉంచుతూ టీచర్లు అవస్థలు పడుతున్నారు. ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, మాజీ సర్పంచ్ చంద్రారెడ్డి అందరి సహకారంతో సమస్యలు లేని గ్రామంగా తీర్చిదిద్దితానన్నారు.

పానలో పూర్వ పాలకుల సలహాలు తీసుకుంటానని పెండ్యాల అరుణ రాజు, సర్పంచ్ మొదల్లగూడ పంచాయతీ తెలిపారు.




అద్దె భవనంలో నడుస్తున్న పంచాయతీ కార్యాలయం



శిథిలావస్థకు చేరుకున్న గ్రామ పంచాయతీ భవనం



శిథిలావస్థకు చేరుకున్న పాఠశాల భవనం




పిల్లర్ల వరకు లేచిన పాఠశాల నిర్మాణం



నందిగామ నుండి సలివేంద్రగూడా వెళ్లే రహదారి దుస్థితి

ఈదులపల్లి గ్రామంలో శిథిలావస్థకు చేరుకున్న పాఠశాలకు రూ.40 లక్షలు మంజూరు అయ్యాయి. గతంలో పనిచేసిన సర్పంచుల సలహాలు తీసుకొని గ్రామాభివృద్ధికి కృషి చేస్తా. షాద్నగర్ వెళ్లే బిటి రోడ్డును డబుల్ రోడ్డుగా మారుస్తాం. గ్రామాభివృద్ధికి తొమ్మిది పథకాలతో ముందుకు సాగుతున్నాం. బంటారం సులోచన గణేష్ గౌడ్, సర్పంచ్, ఈదులపల్లి. మొదల్లగూడ అభివృద్ధికి కృషి చేస్తా. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి సహకారంతో మొదలగుడ గ్రామాన్ని అన్ని మౌలిక సదుపాలతో అభివృద్ధి చేస్తాం. స్థానిక నిరుద్యోగ యువతీ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు.

సేవ చేసే భాగ్యాన్ని సద్వినియోగం చేసుకుంటానని మోత్కులగూడ సర్పంచ్, జెట్టా లావణ్య రమేష్ పేర్కొన్నారు. మండలానికి దూరంగా సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న మోత్కులగూడ గ్రామానికి సేవ చేసే భాగ్యం కలగడం అదృష్టం. నా భర్త మాజీ ఉపసర్పంచ్ రమేష్ సహకారంతో గ్రామంలో అండర్ డ్రైనేజ్, మెయిన్ రోడ్ నిర్మాణ పనులను పూర్తి చేస్తానన్నారు.

## కొండెక్కుతున్న కోడిగుడ్డు

(మొదటి పేజీ తరువాయి)

వ్యవధిలోనే అదనంగా 2 రూపాయలు పెరగడం గమనార్హం. లోగడ 30 కోడిగుడ్ల ధరలు రూ.160 నుంచి 170 రూపాయల వరకు పలికాయి. ప్రస్తుతం 210 నుంచి 220 రూపాయల వరకు పెరిగాయి. దేశీ (నాటు కోడి) గుడ్ల ధరలు కూడా రూ.15కు పెరిగింది. ఇది వరకు మూడు రూపాయలు తక్కువగా లభించేవి. డిమాండ్‌కు సరిపడా గుడ్ల ఉత్పత్తులు లేనందున ధరలు పెరిగాయని కోళ్ల పరిశ్రమ వ్యాపారులు అంటున్నారు. తెలుగు రాష్ట్రాల్లో రోజుకు 8 కోట్ల కోడిగుడ్లు ఉత్పత్తి చేపట్టామని చెబుతున్నారు. మార్కెట్లో కోళ్లకు సరిపడా దాణా, మక్కలు, చేపపొట్టు తదితర వాటి ధరలు కూడా పెరిగాయి. దానివల్ల పలుచోట్ల పౌల్ట్రీ రైతులు కోళ్లఫారాల నిర్వహణ తాత్కాలికంగా నిలిపివేశారు. ఫలితంగా గుడ్ల ఉత్పత్తులు గణనీయంగా పడిపోయాయి. ప్రస్తుతం రోజుకు 5 కోట్ల గుడ్లు మాత్రమే ఉత్పత్తి అవుతున్నట్లు సమాచారం. ఒకప్పుడు రోజూ కనీసం 20 కోట్ల గుడ్లను కోల్డ్ స్టోరేజీలో నిల్వ ఉంచేవారని గుర్తు చేస్తున్నారు. ఇప్పుడా పరిస్థితి లేదంటున్నారు.

## ఉపాధి హామీ పథకం నిర్వీర్యానికి కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

గ్రామీణ పేదల చెమటతో నడిచే చారిత్రాత్మక ఉపాధి పథకం నుంచి మహాత్మా గాంధీ పేరు తొలగించడం గాంధీజీకి మాత్రమే కాదని దేశంలోని కోట్లాది గ్రామీణ పేదలకు చేసిన అవమానమని అన్నారు. ఇప్పటికే ఈ పథకానికి నిధులు తగ్గించడం, బకాయిలు పెంచడం, పనిదినాల్లో కోతలు విధించడం ద్వారా గ్రామీణ ఉపాధి హక్కును బలహీనపరుస్తున్న కేంద్ర ప్రభుత్వం, ఇప్పుడు రాజకీయ ద్వేషంతో మహాత్మా గాంధీ పేరు కూడా తొలగించాలనుకోవడం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. మహాత్మా గాంధీ పేరును తొలగించడం అంటే గ్రామీణ భారతానికే అవమానమని, ఇది గ్రామీణ ఉపాధి హక్కును నిర్వీర్యం చేసే కుట్రగా కాంగ్రెస్ పార్టీ భావిస్తోందని స్పష్టం చేశారు. మహాత్మా గాంధీ పేరును తొలగించే ప్రయత్నాలను వెంటనే విరమించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, కుత్బుల్లాపూర్, ఉప్పల్ నియోజకవర్గాల కాంగ్రెస్ ఇన్‌చార్జ్‌లు కోలన్ హనుమంత్ రెడ్డి, మందమల్ల పరమేశ్వర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సీనియర్ నాయకుడు భూపతి రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహా యాదవ్, జిల్లా ఆర్టీఏ మెంబర్ జైపాల్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు లక్ష్మి ్మ, ఓబీసీ సెల్ అధ్యక్షుడు రవి ముదిరాజ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కుమార్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు గణేష్, సేవాదళ్ అధ్యక్షులు షఫీఉద్దీన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అజయ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల్లో పండుగ శోభ

(మొదటి పేజీ తరువాయి)

ఆహ్వానించారు. సర్పంచుల అభిమానులు పెద్ద ఎత్తున ఫ్లెక్సీ బ్యానర్లను ఏర్పాటు చేశారు. ఇప్పటికే మండలంలోని కొందుర్గు, మహాదేవపూర్, ఉమ్మెంత్యాల, తంగళ్ళపల్లి, రేగడి చిలకమర్రి తదితర గ్రామాల్లో భవనాలకు రంగులు వేసే కార్యక్రమాన్ని పూర్తి చేశారు. మరి కొన్ని గ్రామాలలో కొత్త ఫర్నిచర్‌ను కొనుగోలు చేస్తున్నారు. ప్రమాణ స్వీకార కార్యక్రమం గ్రామంలో పండుగ వాతావరణం లాగా జరిగేలా కార్యదర్శులు, పంచాయితీ సిబ్బంది కృషి చేస్తున్నారు. నూతన సర్పంచుల ప్రమాణ స్వీకారోత్సవ పుణ్యమా! అంటూ గ్రామ పంచాయతీ భవనాలు ముస్తాబవుతున్నాయని పలు గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా పోటా, పోటీగా జరిగిన ఈ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచుల పదవీ స్వీకార మహోత్సవం చూడడానికి ప్రజలు ఎదురుచూస్తున్నారు.

## అవినీతికి దూరంగా ఉంటేనే మరో ఛాన్స్

(మొదటి పేజీ తరువాయి)

పాలన అందించాలి. అవినీతికి పాల్పడకుండా దాదాపు ఐదు సంవత్సరాలపాటు గ్రామాభివృద్ధికి గ్రామంలోని పలువురితో చర్చించి నిర్ణ యాలు తీసుకోవాలి. ప్రతి కార్యక్రమంలో గ్రామప్రజలను భాగస్వాములుగా చేస్తూ ఎలాంటి కుల, మత, వర్గ భేదాలు లేకుండా అందరినీ సమానంగా చూడాలి. గ్రామపంచాయతీ సర్వంతో అభివృద్ధికి కంకణ బదులు కావాలి.

**పథకాలపై అవగాహన పెంచుకోవాలి..**

మహాత్ముడు కలలు కన్న గ్రామ స్వరాజ్యం .. పాలనపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టే ప్రతి పథకంపట్ల అవగాహన పెంచుకోవాలి. ఆ పథకాలను తమ గ్రామంలోని పేదలకు, ఎవరు ఏ పథకానికి అర్హులో వారికి ఆ ఫలాలను అందించేందుకు కృషి చేయాలి. గ్రామ పాలకులు గ్రామాభివృద్ధి దిశగా పయనించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. కానీ, చాలా గ్రామాలలో గెలుపొందిన అభ్యర్థులు ప్రభుత్వం నుంచి ఎలాంటి ఫలాలు వచ్చినా ముందుగా వారి పార్టీ కార్యకర్తలకు ఎలాంటి షరతులు పెట్టకుండా అధిక ప్రాధాన్యతనిస్తూ ఇప్పించడం జరుగుతున్నది. మరీ ముఖ్యంగా గ్రామాలలో ఉచిత పథకాల విషయంలో తమవర్గానికి మద్దతు ప్రకటిస్తూ వర్గపూరిత రాజకీయాలకు తెరలేపుతుంటారు. ఇది మంచి పరిణామం కాదు. గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే యావత్తు దేశం అభివృద్ధి చెందుతుంది. గ్రామంలోని ప్రతి ఒక్కరు వృద్ధిలోకి వస్తేనే గ్రామంసైతం అభివృద్ధి చెందుతుంది. గ్రామాభివృద్ధి అనేది గ్రామ ప్రథమ పౌరుడిపై ఆధారపడి ఉంటుంది. కావున, గ్రామ ప్రజలందరితో నిస్వార్థంతో, నిజాయితీతో వ్యవహరించాలి. ఎలాంటి పక్షపాత ధోరణి అవలంబించకుండా అర్హులందరికీ ఆసరాగా ఉంటూ అభివృద్ధికి పాటు పడాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

**పాలకుల ముందు ప్రజా సమస్యలు అనేకం**

గత కొన్ని సంవత్సరాల నుంచి కొన్ని గ్రామాలలో నీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తాగునీటి సమస్య ఉన్నచోట ట్యాంకర్లతో నీటిని అందించడం జరిగింది. మరి రాబోయే వేసవిదృష్ట సర్పంచ్‌లు సైతం ముందు జాగ్రత్తతో ప్రణాళికాయుతంగా వేసవికాలంలో మంచినీటి సమస్య లేకుండా చూసుకోవాలి. వితంతువులు, వృద్ధులు, అంగవైకల్యం కలిగినవారికి ప్రతి నెల పింఛను వచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలి. ఏమైనా సాంకేతిక సమస్యలతో పేర్లు తొలగించితే వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించాల్సిన అవసరం ఉన్నది. రేషన్ సరుకులు సక్రమంగా అందుతున్నాయా? ప్రతి నిరుపేదకు ఉపాధిహామీ పథకంలో చోటు ఉన్నదా? రైతు బీమా, రైతుబంధు వస్తుందా? గృహాల కల్పనలో నిరుపేదలకు స్థానమున్నదా? పాఠశాలలు సక్రమంగా నడుస్తున్నాయా? ప్రభుత్వం చేపట్టే పోలియో చుక్కల నిర్వహణ, వాక్సిన్ల తోడ్పాటు అందిస్తున్నారా? ప్రతి ఒక్కరి ఇంటికి మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలు ఉన్నాయా? వీటన్నింటినీ చూసుకోవాల్సిన బాధ్యత వారిపై ఉన్నది. రైతులకు ప్రాధాన్యమిచ్చి ప్రతి రైతుకు పంట లోన్లు, పంట నష్టపరిహారం అందేలా చూసుకోవాలి. వంద శాతం అక్షరాస్యత, పచ్చదనం, పరిశుభ్రతకు సహకరించాలి. దేశానికి ప్రధాని ఎంతో గ్రామానికి సర్పంచ్కూడా అంతే. కాబట్టి గ్రామాభివృద్ధి సర్పంచ్ నిజాయితీ, చిత్త శుద్ధిపై ఆధారపడి ఉంటుందని మర్చిపోకూడదు.

# చట్టం తెలుసుకుంటేనే చక్కదిద్ద గలిగేది

(మొదటి పేజీ తరువాయి)

విద్యుత్ వినియోగ చార్జీలు, రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు, ఉత్తమ పంచాయతీ నిధులు, ఉత్తమ పన్ను వసూళ్ళకు నిధులు, సర్పంచ్ గౌరవ వేతనం.

**కేంద్రం నుంచి:** కేంద్ర ఆర్థిక సంఘం నిధులు, సంపూర్ణ గ్రామీణ రోజ్‌గార్ యోజన, ఇతర పథకాల నిధులు.

**విరాళాలు,డిపాజిట్లు :** ప్రజా విరాళాలు, పనులకు గుత్తేదారులు చెల్లించిన డిపాజిట్లు, నీటి కుళాయి డిపాజిట్లు.

**సర్పంచుల విధులు ఇవీ :**

పంచాయతీ ఆమోదించిన తీర్మానాలు అమలు చేయించాలి. కార్యనిర్వహణ అధికారిపై పరిపాలన పరమైన నియంత్రణాధికారం ఉండాలి. పంచాయతీ రికార్డులను చూసేందుకు పూర్తి హక్కు ఉంది. పంచాయతీ కార్యదర్శి నుంచి అవసరమైనప్పుడు తగిన సమాచారం తెప్పించుకొనే అధికారం సర్పంచ్‌కు ఉంది. గ్రామాల్లో జరిగే అన్ని ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రోటోకాల్ ప్రకారం పాల్గొనే అవకాశం ఉంది. పంచాయతీ ఆహార సలహా కమిటీ చైర్మెన్‌గా ప్రతి పౌర సరఫరాల దుకాణాల వ్యాపారులతో సమావేశాలు నిర్వహించి నివేదికను తహశీల్దార్‌కు పంపాలి. సరుకుల జాబితా ధరల వివరాలు, కార్డు ఉన్న వినియోగదారులకు జారీ చేసే రేషరన్ వివరాలు తెలుసుకోవచ్చు. గ్రామ విద్యాకమిటీ చైర్మెన్‌గా వ్యవహరిస్తారు. ప్రాథమిక విద్య అభివృద్ధి, పిల్లల హాజరు, ఉత్తీర్ణతా శాతం పెంచడం, పాఠశాలకు తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం పెంపొందించేందుకు చర్యలు తీసుకోవాలి. గ్రామ స్థాయిలో తాగు నీరు పారిశుద్ధ్య కమిటీ చైర్మెన్‌గా సర్పంచ్ వ్యవహరిస్తారు.

**కేంద్రం నిధులు పునరుద్ధరిస్తేనే..**

ప్రస్తుత పంచాయతీల్లో నిధుల కొరత ఉంది. గత రెండేళ్ళుగా పాలకవర్గాలు కూడా లేకపోవడంతో కేంద్ర ప్రభుత్వం నిధులు నిలిపివేసింది. వీధి దీపాలు, మురుగు కాల్వలు పూడికతీత చేపట్టాడానికి కూడా నిధులు లేవు. పంచాయతీల్లో ఏ పని చేయాలన్నా ప్రభుత్వం నిధులు కేటాయించాల్సిందే. ప్రస్తుతం గ్రామాల్లో వసూలైయ్యే ఇంటి పన్నులు, వీధి బల్బులు, కాల్వల పూడికతీతకే సరిపోని పరిస్థితి నెలకొంది. గ్రామాల్లో రహదారులు, తాగునీటి సమస్య పరిష్కరించాలంటే ప్రభుత్వం ఏటా క్రమం తప్పకుండా నిధులు మంజూరి చేస్తేనే గ్రామాలు అభివృద్ధి చేయడానికి వీలవుతుంది.

**– ముడావత్ సునిత, పోశమ్మ తండా సర్పంచ్**

**తలసరి గ్రాంటు పెంచాలి**

పంచాయతీలకు జనాభాను బట్టి సంవత్సరానికి ఇచ్చే తలసరి గ్రాంటును పెంచాలని ఎంతో కాలంగా డిమాండ్ చేస్తున్నా పెంచడం లేదు. దీంతో పంచాయతీలకు వచ్చే నిధులు తగ్గుతున్నాయి. ఇప్పుడు తరలికి ఒక్కంటికి నాలుగు రూపాయలు కేయాయిస్తున్నారు. దీన్ని రూ.10కి పెంచాలని చాలా కాలంగా కోరుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు తలసరి గ్రాంటును పెంచాలని పెంచితే పంచాయతీల్లో ప్రగతి పుంజుకుంటుంది.

**కె.శ్రీనివాసరెడ్డి, ఉడిమేశ్వరం మాజీ సర్పంచ్**

**పదేళ్ల నాటి జనాభాకు తగ్గట్టే నిధులిస్తే ఎలా**

పదేళ్ళ క్రితం పంచాయతీలకు జనాభాను బట్టి సంవత్సరానికి రూ.2 నుంచి 3 లక్షల వరకు వచ్చాయి. ప్రస్తుతం అవే నిధులను ఉపాధి హామీ పథకం పనులకు మళ్ళించారు. దీంతో పంచాయతీలకు నిధులు తగ్గాయి. కేవలం సాధారణ నిధులపైనే ఆధారపడాల్సి వస్తోంది. ఇవి మేజర్ పంచాయతీల్లో వీధి బల్బులు, మురుగు కాల్వల పూడికతీతకే సరిపోవు.

**సంజీవరెడ్డి, మాజీ సర్పంచ్,**

# సబ్సిడీ తుస్..

### కొంతమందికే రూ.500 వంట గ్యాస్

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త**

అంబర్‌పేటకు చెందిన గృహిణి ప్రజా పాలన లో భాగంగా గృహజ్యోతి, మహాలక్ష్మి ్మ, ఇందిరమ్మ ఇలా ఇతరత్రా పథకాల వర్తింపునకు దరఖాస్తు చేసుకున్నారు. ఆమె అర్హత సాధించడంతో గృహ జ్యోతి కింద విద్యుత్ జీరో బిల్లు వర్తించింది. కానీ.. రూ.500 వంట గ్యాస్ సబ్సిడీ మాత్రం వర్తించలేదు. ఎల్పీజీ గ్యాస్‌కనెక్షన్ ఆమె భర్త పేరు పై ఉండటంతో ఈ పథకం వర్తించదని ప్రచారం జరగడంతో కలెక్టరేట్‌లోని మీ సేవ కేంద్రానికి వెళ్లి తన పేరుపై మార్పు చేసుకుంది. అయినా.. ఆమెకు ఇప్పటి వరకు రూ.500 గ్యాస్ పథకం వర్తించని పరిస్థితి నెలకొంది. అయితే.. దీనిపై గ్యాస్ ఏజెన్సీలతోపాటు పౌరసర ఫరాల అధికారులకు సైతం స్పష్టత లేకపోవడం గమనార్హం. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి రెండేళ్ల కాలం గడిచింది. కానీ అర్హులందరికీ రూ.500కు వంట గ్యాస్ అందని ద్రాక్షగా మారింది. ఆరు గ్యారంటీ ల్లో భాగంగా సిలిండర్‌పై సబ్సిడీ అందిస్తున్నా మెజార్టీ బీపీఎల్ కుటుంబాలకు వర్తించడం లేదు. బీపీఎల్ కింద ఒకే కుటుంబం గృహజ్యోతి పథకా నికి అర్హత సాధించినా మహాలక్ష్మి ్మ పథకానికి మాత్రం అర్హత సాధించకపోవడం విస్మయానికి గురి చేస్తోంది. దీంతో పూర్తి స్థాయి బహిరంగ మార్కెట్ ధర చెల్లించి వంట గ్యాస్ సిలిండర్ కొనుగోలు చేయక తప్పడంలేదు. లోక్‌సభ ఎన్ని కల ముందు గ్యాస్ సబ్సిడీ వర్తింపు అమలు ప్రారంభమైంది. ప్రజాపాలనలో స్వీకరించిన దర ఖాస్తుల ఆధారంగా బీపీఎల్ కుటుంబాలను గుర్తిం చారు. మిగతా పథకాల మాదిరిగా మహాలక్ష్మి ్మ పథ కానికి తెల్లరేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకు న్నారు. కానీ పథకం కొందరికే వర్తించడంతో పేద కుటుంబాలు నిరాశలో ఉన్నాయి.

# పుస్తక ప్రియులకు విందు

### కిటకిటలాడిన జాతీయ పుస్తక ప్రదర్శన

**హైదరాబాద్, డిసెంబరు 21, ప్రభాతవార్త**

నగరంలోని ఎన్టీఆర్ స్టేడియంలో కొలువు దీరిన హైదరాబాద్ జాతీయ పుస్తక ప్రదర్శన ఆదివారం సందర్శకులతో పోటెత్తింది. సెలవు రోజు కావడంతో పుస్తక ప్రియులు పెద్దఎత్తున తరలివచ్చారు. యువత, విద్యార్థులు, పిల్లలతో స్టాళ్లు కిటకిటలాడాయి. ముఖ్యంగా చిన్నారులు తమ కిష్టమైన ఆంగ్ల కథలు, క్లాసిక్స్ పుస్తకాలను విరివిగా కొనుగోలు చేశారు. ఒకవైపు పుస్తక ఆవి ష్కరణలు, మరోవైపు సాంస్కృతికకార్యక్రమాలు, పుస్తక సమీక్షలు, అమ్మకాలతో సందడి నెలకొంది. పుస్తక ప్రదర్శన కేవలం పుస్తకాల అమ్మకాలకు మాత్రమే పరిమితం కాకుండా రచయితలను, పాఠకులను ఒకచోట చేర్చే వేదికగా మారింది. ప్రదర్శన ప్రారంభమై రెండు రోజులైంది. దీంతో పుస్తక ప్రియుల నుంచి అనూహ్య స్పందన కనిపిస్తోందని నిర్వాహకులు సంతృప్తి వ్యక్తం చేశారు. కొత్త సంవత్సరం పుస్తక పఠనంతో ప్రారం భం కావాలనే ఆకాంక్షతో ఎక్కువ మంది తమకు నచ్చిన పుస్తకాలను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు.



సాధారణంగా వయోధికులే ఎక్కువగా పుస్తకాల పట్ల ఆసక్తి, అభిరుచి కలిగి ఉంటారనే అభిప్రాయాన్ని పటాపంచలు చేస్తూ యువత పెద్దసంఖ్యలో కనిపించడం గమనార్హం. చరిత్ర, సామాజిక, ఆర్థిక అంశాలపై ప్రచురిం చిన గ్రంథాలు, వ్యక్తిత్వ వికాసం, ఇలా అనేర రకాల పుస్తకాలు పుస్తక ప్రియులకు అందుబాటులో ఉన్నాయి. ఏ ఏ స్టాల్‌లో ఏఏ పుస్తకాలు ఉన్నాయో తెలుసుకొని తమకు ఇష్టమైన వాటిని కొనుగోలు చేశారు.